


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 231 | కర్నూలు | శుక్రవారం సెప్టెంబర్ 19 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

## బిఎసి సమావేశంలో నిర్ణయం



అమరావతి,సెప్టెంబర్18 : ఏపీ అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు- నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. . సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా ప్రతిపాదించింది. గురువారం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. 10 రోజుల పాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడి అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ- భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు- మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, విష్ణుకుమార్ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ లు తగ్గించడంతో ధరలు తగ్గడం, ప్రజలకు కలిగిన లాభంపై ఇవాళ్టి సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటన చేయనున్నారు. ఈ ప్రకటనపై పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడనున్నారు. కేంద్రాన్ని అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే, జలవనరుల శాఖపై నేడు చర్చ జరపనున్నారు. ఈ నెల 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్ సిక్స్ పథకాలు, 26న క్వాంటం, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30వ తేదీన రాయలసీమ- కోస్తా- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నెల 20, 21, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవులు ఇచ్చారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అసెంబ్లీ సమావేశాలు జరపాలని బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నోత్తరాలతో పాటు జీరో అవర్ లోనూ సభలో మంత్రులు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అసెంబ్లీలో చర్చించేందుకు 9 అంశాలను బీజేపీ ప్రతిపాదించింది.

# జిఎస్టీ సంస్కరణలు స్వాగతిస్తూ అసెంబ్లీ తీర్మానం

## జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలకు ఎంతోమేలు

## 140 కోట్ల మందికి మేలు జరుగుతుంది

## ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం

## అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు



అమరావతి,సెప్టెంబర్18 జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానంచేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు.

# మార్షల్స్ తీరు సరికాదు

## హడావిడి వ్యవహారాలపై లోకేశ్ ఆగ్రహం



అమరావతి,సెప్టెంబర్18 ): ఏపీ అసెంబ్లీ లాబీల్లో మార్షల్స్ అతిప్రవర్తనపై ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చాంబర్ నుంచి మంత్రి లోకేష్ బయటకు వస్తున్న సమయంలో.. లాబీల్లో ఇతరులను తప్పుకోండి అంటూ మార్షల్స్ హడావుడి చేశారు. సభ్యుల వ్యవహారాల్లో మీకేం పని అంటూ మంత్రి లోకేష్ ప్రశ్నించారు. ఇంకా తాడేపల్లి ప్యాలెస్ పాలనలో ఉన్నామనుకుంటు న్నారా అంటూ చురకలు అంటించారు. బయటి వ్యక్తులు లోపలకు రాకుండా చూసుకోవాలి కానీ.. ఎమ్మెల్యేల వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని మార్షల్స్‌కు లోకేష్ హితవు పలికారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఏపీ అసెంబ్లీ, పది గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీకి వచ్చే ముందు వెంకటపాలెంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీ-డీపీ ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. కార్మిక, పరిశ్రమలు, మోటార్ వాహనాలు, ఎస్టీలకు సంబంధించి అసెంబ్లీలో 8 చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం. అసెంబ్లీలో చర్చించేందుకు 22 అంశాలను సిద్ధం చేసింది ఏపీ ప్రభుత్వం.

# జిఎస్టీ సంస్కరణలకు ఏపి తొలిమద్దతు

## ప్రజలకు మేలు కలిగించాలన్నదే లక్ష్యం

## సంస్కరణలతో ప్రజల ఆదాయం మెరుగవ్వుతుంది

## శాసనభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,సెప్టెంబర్18 రాష్ట్ర ఆదాయాలకు ఇబ్బందిగా ఉన్నా జీఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీనే అని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. జీఎస్టీ పన్నుల నూతన విధానం ద్వారా ప్రజలకు మేలు చేసే విధానం మంచిదని.. దీనివల్ల దేశం స్థిరమైన వృద్ధి పెరుగుతోందని చెప్పుకొచ్చారు.జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తీర్మానం చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటనను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. జీఎస్టీ మండలి 56వ సమావేశంలో జీఎస్టీ సంస్కరణలను కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్ ఆమోదించారని గుర్తుచేశారు. ఇది ప్రజలు, ఆర్థిక వ్యవస్థకు చాలా లాభదాయకని నొక్కిచెప్పారు. వ్యవసాయ పనిముట్లు-, యంత్రాల రేట్లు తగ్గి ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పాలు, పెరుగుపై పన్ను 5శాతం నుంచి సున్నా శాతానికి అలాగే నిత్యావసరాల ధరలు చాలా వరకూ 18 నుంచి 5శాతానికి తగ్గుతున్నాయని గుర్తుచేశారు. సిమెంట్‌పై పన్నును 28 నుంచి 18కి తగ్గించారని తెలిపారు. అత్యవసర మందులపై జీఎస్టీ పన్ను లేకుండా చేయడం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ద్వారా ప్రజల చేతిలో సంపద పెరిగి వస్తువుల వాడకం పెరుగుతుందని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. జీఎస్టీ విషయంలో అన్ని వాణిజ్య, వ్యాపార సంఘాలు అంగీకారం తెలిపినందుకు ఏపీ ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు చెబుతున్నట్లు- పేర్కొన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకూ ఏఏ బెనిఫిట్స్ జీఎస్టీ సంస్కరణల ద్వారా అమలు అవుతాయో తెలియజేయాల్సిన అవసరం కూడా ఉందని నొక్కి చెప్పారు పవన్. పరస్పర అవగాహనతోపాటు- మీడియా వేదిక ద్వారా ప్రజలకు లాభాల గురించి తెలియజేయాలని కోరారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# వైకాపా హయాంలో భారీ లిక్కర్ స్కామ్

## సిట్ విచారణ జరుగుతోంది

## త్వరలోనే వాస్తవాలు ప్రజల ముందుకు

## పారదర్శకంగా లిక్కర్ పాలసీ అమలు

## మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి


అమరావతి,సెప్టెంబర్18( : వైకాపా ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారన్నారు. ఇందులో వందలకోట్లు దుర్వినియోగం జరిగిందని అన్నారు. బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా వైకాపా ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. మద్యం విషయంలో అంతా మంచి జరిగిందని వైకాపా చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మద్యం కుంభకోణంపై సిట్ విచారణ జరుగుతోంది.. త్వరలో వాస్తవాలు బయటకు వస్తాయని మంత్రి అన్నారు. మద్యం దుకాణదారులు తప్పు చేస్తే జరిమానా, రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నాం. సరఫరా పర్యవేక్షణకు పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు- చేసి అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లిక్కర్ పాలసీని చాలా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. మనం అమలు చేసే పాలసీని పక్క రాష్ట్రాలు కూడా అధ్యయనం చేస్తున్నాయి. మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదు. నాసిరకం మద్యం అమ్మినవారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో లిక్కర్ వల్ల చనిపోయినట్లుగా ఎక్కడా కేసు నమోదు కాలేదని కొల్లు రవీంద్ర తెలిపారు.



# శాంతియుత వాతావరణంలో దసరా ఉత్సవాలు

## పీస్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పిలుపు

విజయవాడ,సెప్టెంబర్18: పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని.. ఐక్యత, సోదరభావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన శాంతి కమిటీ-సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగనూ జరుపుకు ంటున్నామని.. ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాల విజయవంతానికి చేయీచేయీ కలుపుదామని, జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని పేర్కొన్నారు. సోదరభావం, ఐక్యత సుస్థిర ప్రగతికి సోపానాలని.. ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చేందుకు అవకాశముందని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు- చేస్తున్నట్లు



తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి కమిటీ- స్ఫూర్తికి అనుగుణంగా ముందడుగు వేద్దామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిచేసే వారిపై పటిష్ట నిఘా ఉంటు-ందని.. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో ప్రతి పండగనూ, ఉత్సవాలను జరుపుకుంటామని.. ఇలాంటి వాతావరణానికి ఇబ్బంది కలిగించాలని ప్రయత్నించే వారిపై డేగ కన్ను ఉంటు-ందని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీ-వీలు, డ్రోన్లతో నిఘా.. ఇలా ప్రతివిషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలతో చర్యలు తీసుకుంటు-న్నామని వివరించారు. విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని.. దసరా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములమవుతామని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. తమనుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. బుడమేరు వరదల సమయంలో ఐక్యతా భావంతో బాధితులకు అండగా నిలిచామని.. ఇలాంటి స్ఫూర్తితోనే మున్ముందుకూడా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎన్.షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులు హాజరయ్యారు.

# ఇరిగేషన్‌ను నాశనం చేసిన వైకాపా

## సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామన్న గొట్టిపాటి


అమరావతి,సెప్టెంబర్18 : వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. కూటమి ప్రభుత్వం చివరి ఎకరం వరకు సాగు నీరందించేలా ఇరిగేషన్ శాఖను గాడిలో పెడుతోందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారాయన. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార- నాగావళి లింక్, జంఝావతి, హిరమండలం లిఫ్ట్, నాగావళి- చంపావతి, మహేంద్ర తనయ, తరకరామతీర్థసాగర్ వంటి కీలకమైన ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి నిమ్మల ం ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 2వేల కోట్ల నిధులు కేటాయించారన్నారు..రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5006.35 మెగావాట్లుగా ఉందని మంత్రి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు రాష్ట్రం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ను తీసుకొచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ పాలసీ ద్వారా రాష్ట్రంలో సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని 78.50 గిగావాట్లు-కు పెంచే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిని పెంచకుండా, 9 సార్లు చార్జీలు పెంచి ప్రజల మీద భారం వేసింది రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, 2029 నాటికి ప్రభుత్వం లక్ష్యంపై బలరామకృష్ణ అడిగి ప్రశ్నకు గొట్టి పాటి సమాధానమిచ్చారు.

# సంపాదకీయం

## దివాళా దిశగా పాకిస్తాన్

ప్రస్తుతం పాకిస్తాన్లో ఆర్థిక, రాజకీయ గందరగోళం ఏర్పడింది. దాని కారణంగా ఈ దేశం దివాళా అంచున ఉంది. పాకిస్థాన్ పరిస్థితి గురించి ప్రపంచం మొత్తానికి బాగా తెలుసు. అదే సమయంలో ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గేందుకు పాకిస్థాన్ కూడా సిద్ధంగా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న కాలంలో ఈ దేశ పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం కనిపిస్తోంది. పాక్ పరిస్థితి కారణంగా ప్రపంచంలోని రెండు దేశాలు చాలా ఆందోళన చెందుతున్నాయి. ఈ రెండు దేశాలు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ రెండు దేశాలు పాకిస్తాన్‌లో చాలా పెట్టుబడులు పెట్టాయి కాబట్టి ఈ రెండు దేశాల ఆందోళన చెందుతున్నాయి. చైనా, జపాన్‌లు అమెరికా ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెట్టే స్థితిలో ఉన్నట్లే, పాకిస్థాన్ పరిస్థితి కారణంగా ఈ రెండు దేశాలు కూడా భారీ నష్టాలను చవిచూడవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో అనేక రకాల పరిస్థితులు సృష్టించబడుతున్నాయి. ఇందులో పాకిస్తాన్ పుంజుకునే పరిస్థితి ఎక్కడా కనిపించదు. విదేశీ రుణాలను తిరిగి చెల్లించడానికి పాకిస్తాన్ వద్ద ఎటువంటి నిధులు లేవు. పొరుగు దేశం వద్ద కేవలం 4 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మరోవైపు చైనా, యూఏఈ, సౌదీ అరేబియా పాకిస్థాన్‌కు సాయం చేస్తాయని ఊహాగానాలు కూడా వచ్చాయి. ఈ దేశాలన్నీ కలిసి వచ్చిన తర్వాత కూడా పెద్దగా నిధులు సేకరించలేకపోయాయికొద్ది వారాలు పాకిస్తాన్‌లో వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించాయి. లక్షలాది మంది వరదల బారినపడ్డారు. జనజీవనం అస్తవ్యస్తమైంది.ఆహార పదార్థాల ధరలు కూడా బాగా పెరిగాయి. రెండు వారాల్లోనే పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాల్లో 20 కిలోల గోధుమ పిండి బస్తా ధర 2,500 రూపాయలకి చేరింది.బియ్యం ధరల్లో కూడా భారీగా పెరుగుదల కనిపించింది.25 కిలోల బియ్యం సంచి ఇప్పుడు 9 వేల నుంచి 9,500 రూపాయలకు అమ్ముడవుతోంది, ఇంతకుముందు రూ.8 వేలు ఉండేదని కమిషన్ ఏజెంట్లు చెబుతున్నారు.25 కిలోల బియ్యం బస్తా ధర గతంలో కంటే 1,000 రూపాయలకు పైగా పెరిగింది. ఒక్కో కేజీకి 40 రూపాయల వరకూ పెరిగింది.వరదల తర్వాత, మార్కెట్‌కు గోధుమల సరఫరా తగ్గిందని, గోడౌన్లలో నిల్వ చేసిన ధాన్యం కూడా పాడైపోయిందని పిండి మిల్లుల యజమానులు చెబుతున్నారు. ధరలు పెరగడానికి ఇదే కారణమని వారంటున్నారు.అయితే, ఆహార పదార్థాల కొరత కంటే నిల్వలు దాచిపెట్టుకోవడం, లాభార్జన కోసం చూడడం వల్లే ధరలు పెరుగుతున్నాయని నిపుణులంటున్నారు.వరదల వల్ల కొరత ఏర్పడిందా? లేదంటే నిల్వలు దాచుకుంటున్నారా? ఈ సమస్యను అర్థం చేసుకోవడానికి, పిండి మిల్లుల యజమానులు, ధాన్యం మార్కెట్‌కు చెందిన వ్యాపారులు, నిపుణులతో బీబీసీ మాట్లాడింది.పాకిస్తాన్‌లో గోధుమలు, పిండి ధరలు సాధారణంగా ఏటా సెప్టెంబర్ తర్వాత పెరుగుతాయి.ఈ సమయంలో, కొత్త పంట వచ్చినప్పుడు, ప్రజలు తమ అవసరాల కోసం గోధుమలు కొంటారు. అవి అయిపోతే మార్కెట్‌లో పిండి కొనడం ప్రారంభిస్తారు. పిండి మిల్లులు కూడా మార్కెట్ నుంచి గోధుమలను కొని పిండిగా మార్చి అమ్ముతాయి.దీనివల్ల డిమాండ్ పెరిగినప్పుడు.. పిండి, గోధుమల ధరలు కూడా పెరుగుతాయి. దీనిని 'సీజనల్ సైకిల్' అంటారు. దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం తన గిడ్డంగులలోని గోధుమలను మార్కెట్లో విక్రయిస్తుంది. స్టాక్ తక్కువగా ఉంటే దిగుమతులు చేసుకుంటారు. దీంతో ధరలు మామూలుగా ఉంటాయి.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ సంవత్సరం పాకిస్తాన్‌లో మొత్తం గోధుమ ఉత్పత్తి 29.6 మిలియన్ టన్నులు. 32 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే, ప్రభుత్వం వద్ద అదనపు గోధుమ నిల్వలున్నాయి.ఐఎంఎఫ్ ఒత్తిడి, ప్రభుత్వ గిడ్డంగులలో అదనపు గోధుమలు ఉండటం వల్ల, ప్రభుత్వం రైతుల నుంచి గోధుమలు కొనలేదు. దీంతో, మార్కెట్లో ధరలు తగ్గడం మొదలైంది.గత ఏడాది మాండ్(సుమారుగా 40 కిలోలు) గోధుమల ధర 3,900 రూపాయలుంటే.. ఇప్పుడు 1,800 నుంచి 2,000 రూపాయలకు తగ్గింది. అందుకే రైతులు నిరసనలు ప్రారంభించారు."గోధుమ ధరలు తక్కువగా ఉన్నప్పుడు, సాధారణంగా గోధుమలను కొనని అనేక రంగాలవారు కూడా వాటిని కొనడం మొదలుపెట్టారు. ఉదాహరణకు పౌల్ట్రీ ఫీడ్, పశుగ్రాస ఫ్యాక్టరీల వంటివారు. ఎందుకంటే, దాణాలో ఉపయోగించే మొక్కజొన్న వంటి ఇతర పదార్థాల కంటే గోధుమలు చౌకగా ఉంటాయి" అని కమోడిటీ నిపుణులు షంసుల్ ఇస్లాం చెప్పారు.ఈ సంవత్సరం పంట కోతల తర్వాత గోధుమ ధర తగ్గడం వల్ల, పిండి కూడా చౌకగా మారిందని ఆయన తెలిపారు."పాకిస్తాన్, భారత్ యుద్ధ సమయంలో బియ్యం, గోధుమల నిల్వల్లో అకస్మాత్తుగా పెరుగుదల కనిపించింది. అప్పుడు పిండి మిల్లులు కూడా గోధుమలను నిల్వ చేశాయి. ఇతరులు కూడా రంగంలోకి దిగారు" అని షంసు ల్ ఇస్లాం తెలిపారు.ఆగస్ట్ మధ్య నుంచి భారీ వర్షాల కారణంగా పంజాబ్‌లోని చాలా ప్రాంతాల్లో వరద పరిస్థితి కొనసాగుతోంది.ఆగస్ట్ చివరిలో కేంద్ర ఆహార భద్రతా మంత్రి రాణా తన్వీర్ అహ్మద్ అధ్యక్షతన గోధుమ బోర్డు సమావేశం జరిగింది. దేశంలో తగినంత గోధుమ నిల్వలు ఉన్నందున, ప్రభుత్వం గోధుమలను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదని నిర్ణయించారు.గోధుమలను దిగుమతి చేసుకోబోమని ప్రభుత్వం చేసిన ప్రకటన తర్వాత తమ ఇష్టానుసారం మార్కెట్లో ధరలను పెంచొచ్చు, తగ్గించొచ్చు అని నిల్వదారులు గ్రహించారు" అని షంసుల్ ఇస్లాం అన్నారు.ఒక మాండ్ గోధుమలను 2,200 రూపాయలకు కొనుగోలు చేసిన వారు ఇప్పుడు 4,000 రూపాయల చొప్పున అమ్ముతున్నారని, అందుకే వినియోగదారులకు పిండి రేటు పెరిగిందని ఆయన తెలిపారు .మార్కెట్లో గోధుమల ధరలు పెరగడం వల్లే పిండి ధర పెరుగుతోందని ఫ్లోర్ మిల్ అసోసియేషన్ వాదిస్తోందని షంసుల్ ఇస్లాం అంటున్నారు.

## ఎమ్మిగనూరులో నూతనంగా కోర్టు భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా ప్రదాన న్యాయమూర్తి కబర్ది,





ఎమ్మిగనూరు,సెప్టెంబర్, 18 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని టిబీపీ కాలనీ లోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ ప్రక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు, అక్కడ కోర్టు నిర్మాణానికి అన్ని సౌకర్యాలు ఉండటంతో ఆయన స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కోర్ట్ భవన నిర్మాణం కోసం అన్ని అనుమతులు వచ్చిన వెంటనే కోర్టు నిర్మాణం కోసం చర్యలు చేపడతామని అయన న్యాయవాదులకు హామీ ఇచ్చారు. ఈ స్థలం పరిశీలనలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ః. లీలావెంకట శేషాద్రి, ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్, న్యాయవాదులు మురళికృష్ణ, రామక్రిష్ణ నాయుడు, లింగమూర్తి, ప్రసాద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న గత టిడిపి ప్రభుత్వ 2019 వ సంవత్సరంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరయ్యేది ఎన్నడో....?





ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 18 (శ్రీ చక్ర ):- కర్నూలు జిల్లాలోని గత టిడిపి ప్రభుత్వ హయంలో నిర్మించిన 2019వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇప్పటివరకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయడం లేదంటూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం కూడా ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అప్పటి టిడిపి ప్రభుత్వ హాయంలో సగం బిల్లులు మంజూరైన కానీ మిగతా సగం బిల్లులను మంజూరు చేయకుండా రాజకీయ కక్షలతో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో 2019 వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం లక్షన్నర రూపాయలను ఇంటి నిర్మాణాలకు బిల్లులు మంజూరైనప్పటికీ గాను అప్పటి ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మాత్రం కేవలం 70 వేల రూపాయలను మాత్రమే బిల్లులు మంజూరు అయినట్లు ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో, అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పెండింగ్లో ఉన్న బిల్లులను ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరు చేయకపోవడంతో మంత్రాలయం, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, కోసిగి,కౌతాళం మండలాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన కూడా ఫలితం లేకపోవడంతో ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం తక్షణమే 2019 వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయకుండా చాలా మొండి వైఖరిని అవలంబిస్తుందని ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే గృహ నిర్మాణ లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయకుండా టిడిపి ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల పక్షాన చాలా వ్యతిరేకంగా అవలంబిస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న అన్నదాతలు ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయకపోవడంపై అన్నదాతలు అప్పులు చేసి ఇంటి నిర్మాణాలను ముగించుకున్నప్పటికీ, అప్పులు తీర్చలేక కొంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం గత 2019 వ సంవత్సరంలో టిడిపి హాయంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న ఇంటి నిర్మాణాల బిల్లులను మంజూరు చేయకుండా చాలా నిష్పక్షపాతంగా, మొండి వైఖరిని అవలంబించడంపై గ్రామీణ ప్రాంతాల్లో అన్నదాతలు,మహిళలు,ప్రజలు టిడిపి ప్రభుత్వం పై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా రెండు సంవత్సరాలు దగ్గర దగ్గరగా కావస్తున్నా గత టిడిపి ప్రభుత్వ హాయంలో 2019 వ సంవత్సరంలో పెండింగ్లో ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న వేతనాలను మంజూరు చేయకపోవడంపై గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయకపోవడంపై గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయకపోవడంపై త్వరలోనే టిడిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు.

## శ్రీలంకలో నిర్బంధం మత్స్యకారుల కుటుంబాలకు భరోసా బాధితుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



కాజులూరు, సెప్టెంబర్ 18( శ్రీచక్ర)శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న మత్స్యకార కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడంతో పాటు నిత్యవసర సరుకులను అందజేసి ధైర్యం చెప్పిన టిడిపి నాయకులు చింతపల్లి అర్జున్, తోపాటు పలువురు కూటమి చెందిన నేతలు రామచంద్రపురం నియోజకవర్గం మసకపల్లిలో జరిగింది. ఈ మేరకు గురువారం శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులలో రెండు కుటుంబాలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయాన్ని సంప్రదించి, తమ కుటుంబ సభ్యుల క్షేమం గురించి ఆందోళన వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ సతీష్ బాబు ఢిల్లీ లో ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి వారి తాజా క్షేమ సమాచారం కుటుంబ సభ్యులకి తెలియజేశారు. సెప్టెంబర్ 12వ తేదీన జాఫ్నా కాయ్ట్స్ కోర్టు, ఈ నలుగురు మత్స్యకారులను వారి పడవతో సహా విడుదల చేయాలని, భారత దేశ సముద్ర జలాల సరిహద్దు వరకు విడిచిపెట్టేలా శ్రీలంక నౌకదళానికి ఆదేశాలు జారీ చేస్తూ ఈనెల 26వ తేదీ లోపు అమలు జరిగేలా చూడాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను శ్రీలంక రక్షణ మంత్రిత్వశాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తూ, మత్స్యకారులు వీలైనంత త్వరగా సురక్షితంగా తిరిగి రావడానికి ఆయన చర్యలు చేపట్టి నట్లు టిడిపి నేత అర్జున్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారంజరిగిన విషయాలను మసకపల్లి గ్రామస్తులు కే. నూకరాజు, సావిత్రి నగర్ కు చెందిన చింతా నాగేశ్వరావు కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ సిబ్బంది తెలియజేసి, నిత్యవసర వస్తువులను అందజేసి వారికీ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదట అరెస్ట్ చేసినప్పుడు ధైర్యం చెప్పింది అదేవిధంగా నేడు సహాయం చేసి సమాచారాన్ని అందజేసింది రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిబ్బందే అని ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు చింతపల్లి అర్జున్, పి ఎ గౌరీ శంకర్, సలాది రమేష్, గెద్దం శ్రీనివాస్ రావు, రవ్వా భూషణం, సంగాడి లోవరాజు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కందులపాలెంలో రెండవరోజు సేవా పక్వాడ్

రామచంద్రపురం, సెప్టెంబర్ 18( శ్రీచక్ర)ప్రధాని మోదీ పుట్టినరోజు పురస్కరించుకొని సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా రెండోరోజు రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు, మండల బిజెపి ఓ.బి.సి మోర్చా అధ్యక్షుడు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కందులపాలెం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు వైట్ల శ్రీనివాసరావు (రాజబాబు) తదితర కూటమి నాయకులచే సామాన్యులకు అందుబాటులో ఉండేల జి.ఎస్.టి తగ్గించిన సందర్భంగా ప్రధాని మోదీ, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. గురువారం కందులుపాలెంలో జరిగిన "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, ఆ గ్రామంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పోషన్ మాహ పై అవగాహన అవసరం



కోట సెప్టెంబర్ 18 (శ్రీ చక్ర): కోట మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాలెంలో పోషన్ మాహ్ కార్యక్రమం కోట ఐసిడిఎస్ సిడిపిఓ మునికుమారి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తపాలెం హై స్కూల్ వద్ద బాలికలకు పోషకాహారం బాల్య వివాహాలు పోషకాల ప్రదర్శన గురించి వల్లిపేడు పీ హెచ్ సి డాక్టర్ వివరంగా తెలియజేయడం జరిగింది. ప్రతి విద్యార్థి పోషకాహారం పై అవగాహన పెంపొందిం చుకోవా లన్నారు. ప్రతి విద్యార్థి మానసికంగా,శారీరకంగా, ఆధ్యాత్మికంగా ఉండే విధంగా పలు రకాల వికాసాభివృద్ధి ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ,సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఐతపూడిలో స్వస్థ నారీ సశక్త్ పరివారంతో అభియాన్.





కాజులూరు, సెప్టెంబర్ 18(శ్రీచక్ర) గొల్లపాలెం పిహెచ్ సి పరిధిలోని అయితపూడి గ్రామ సచివాలయం నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరలు నిర్వహించారు ఈ శిబిరం ను గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి చంద్రరావు ప్రారంభించగా పిహెచ్ సి వైద్యాధికారణి డాక్టర్ సివిఎల్ శ్రేయ , ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.సింధు భారతి లు వైద్య సేవలు అందించారుఈ శిభిరంలో 152 మంది వైద్య సేవలు పొందారు .ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పెనుమళ్ళ సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరావు , చౌదాల వీరన్న ,పెద్దిరెడ్డి శ్రీనివాస్ , మొగులూరి శ్రీనుబాబు ,రాయపురెడ్డి రామకృష్ణ ,పెద్దిరెడ్డి గంగాధర్ ,ఆనాల శ్రీరామకృష్ణ,పెద్దిరెడ్డి గంగరాజు, మొగులూరి రామకృష్ణ, పెద్దిరెడ్డి వీరభద్రం,రాయుడు సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎస్ మోహన్ ,సచివాలయం సిబంది అంగన్వాడీ సిబ్బంది ఉపాధ్యాయులు సూపెర్వైసరలు సూర్యారావు ,సామ్యూల్ , హెల్త్ అసిస్టెంట్ లు ,పారామెడికల్ సిబ్బంది ,104 సిబ్బంది ,ఎ ఎన్ లుఎమ్ ,ఆసాలు తదితరులు పాల్గున్నారు ఈ వైద్య శిబిరంలలోఎన్‌సిడి స్క్రీనింగ్ , కేన్సర్ స్క్రీనింగ్ ,ఎంసి హెచ్ సేవలు ఇమ్మ్యూనిజషన్‌అనేమియా స్క్రీనింగ్ మరియు మెన్స్ట్రుయల్ హైగ్రీయన్స్‌రక్తదానంతదితర కార్యక్రమాలు నిర్వహిచారు.

## పదోన్నతులు కోసం కలెక్టర్ కు వినతి పత్రం

కాజులూరు, సెప్టెంబర్ 18 (శ్రీచక్ర)గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా గ్రేడ్1 , గ్రేడ్2 గ్రామ రెవెన్యూ అధికారులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్‌షాన్మోహన్,డిఆర్ఓ జె .వెంకటేశ్వరరావు ని,ఏఓ ఎస్ రామ్మోహన్ రావు ని కలిసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను గ్రేడ్-1 గ్రామ రెవెన్యూ అధికారులతో భర్తీ చేయాలని మరియు గ్రేడ్ 2 విఆర్ఓ లకు గ్రేడ్1 పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే పదోన్నతులకు సంబంధించిన ఫైల్ పెట్టాలని ఆదేశించడం జరిగినదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రరాజు , రాష్ట్ర సహాయక కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు వాద్రేవు పద్మ ,కాకినాడ డివిజన్ అధ్యక్షులు మెడిశెట్టి కిషోర్ , కోనసీమ జిల్లా అధ్యక్షులు సాధనాల యల్లేశ్వరరావు , కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి మల్లేష్ , తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు, రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పలనాయుడు , తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు ఎం డి.రాజా , ఉమ్మడి జిల్లాలో ని అన్ని డివిజన్, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తోపాటు ఉమ్మడి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొనియన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శుక్రవారం సెప్టెంబర్ 19 2025

# సంయుక్తంగా అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించాలి: నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్





కర్నూలు, సెప్టెంబర్ 18(శ్రీచక్ర): నగరంలో అనధికార లేఅవుట్లను ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా ప్రజలు క్రమబద్ధీకరించుకునేలా పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ విభాగ అధికారులు, ప్లానింగ్, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో 150 కి పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటన్నింటినీ సంబంధిత ప్రజలు క్రమబద్ధీకరించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ప్లానింగ్, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు సంయుక్త బృందంగా ఏర్పడి, ఆయా సచివాలయ పరిధిలో అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను త్వరితగతిన గుర్తించాలని ఆదేశించారు. అనంతరం ప్లానింగ్ కార్యదర్శులు సేకరించిన కచ్చితమైన వివరాలపై సంతకం చేసి అందించాలని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణదారులకు తుది నోటీసులు జారీ చేయాలని, ఎల్.ఆర్.ఎస్. పథకంలో నమోదు చేసుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించొద్దనిహెచ్చరించారు. ఎల్.ఆర్.ఎస్. పథకానికి ఇప్పటివరకు 843 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నగరంలో ఒక్క అక్రమ నిర్మాణం కూడా మిగలకుండా ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా క్రమబద్ధీకరణ చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డీసీపీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలకలో "స్తన్యపాన గది" ఏర్పాటుకు చర్యలు:కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 18 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే మహిళలు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యం లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం నగరపాలక సంస్థ దృష్టికి రావడంతో, ప్రత్యేకంగా స్తన్యపాన గది ఏర్పాటుకు కమిషనర్ పి.విశ్వనాథ్ చర్యలు చేపట్టారు. గురువారం ఆయన స్వయంగా గదిని పరిశీలించి, అవసరమైన పనులను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తల్లి పాలే శిశువుకు ప్రథమ ఔషధమని, శిశువు ఆరోగ్యానికి, మానసిక వికాసానికి తల్లి పాలకన్నా మించినది లేదన్నారు. అయితే, వివిధ పనుల కోసం నగరపాలక కార్యాలయానికి వచ్చే తల్లులు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యవంతమైన గది లేకపోవడంతో, వారు పబ్లిక్ ప్రదేశాల్లో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందని, వెంటనే ప్రత్యేక గది ఏర్పాటుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. గదిలో తల్లులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించనున్నామని, కటన్లు, స్ప్రింగ్ డోర్లు, సౌకర్యవంతమైన ఫర్నిచర్, ఫ్యాన్, సరిపడా వెలుతురు (లైటింగ్) వంటి సౌకర్యాలతో పాటు, తల్లులు ఇబ్బందిపడకుండా పూర్తిగా సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు,డి.ఇ.ఈ.గిరిరాజ్,ఏ.ఈ.ఖాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రస్తావించిన ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి కి రెడ్డి కులస్తులు ఎల్లవేళల రుణపడి ఉంటామని హామీ,



ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 18 (శ్రీ చక్ర):- 2024 ఎన్నికల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు అన్ని కులాలకు సంబంధించిన కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమైనది. అదేవిధంగా రెడ్డి సామాజికవర్గంలో కూడా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి అసెంబ్లీలో తొలి రోజు అద్భుతమైన ప్రసంగం ఇవ్వడం అభినందనీయమని ఎమ్మిగనూరు నియోజకవర్గ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రెడ్డి సామాజికవర్గానికి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పేద కుటుంబాలకు కార్పొరేషన్ ద్వారా నిధులను కేటాయించాలని తగిన గౌరవం, న్యాయం దక్కేలా వారికి కావలసిన నిధులు సమృద్ధిగా ఇవ్వాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో కోరడం సంతోషకరమన్నారు. ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నామకరణంతో పాటు యోగివేమన జయంతిని అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని అసెంబ్లీలో తన గళాన్ని ఎమ్మెల్యే బివి బలంగా వినిపించడంతో కర్నూలు జిల్లా రెడ్డి సామాజిక వర్గం నేతలు హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఇంత గొప్పగా మాట్లాడినందుకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి వి .జయనాగేశ్వర రెడ్డి మరియు కూటమి ప్రభుత్వ అధినేత నారా చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ నారాయణరెడ్డి,జోహారపురం తిప్పారెడ్డి, హాలహర్వి జగన్నాథ్ హాలహర్వి జగన్నాథ్ రెడ్డి, రాయచోటి రామకృష్ణ రెడ్డి, చిన్నకొత్తలి సత్యరెడ్డి,గురజాల రాజేశ్వర్ రెడ్డి,నందవరం వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో సంగీత దర్శకులు యం.యం. కీరవాణి

మంత్రాలయం , సెప్టెంబర్ 18, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం సంగీత దర్శకుడు , గాయకులు యం.యం కీరవాణి కుటుంబ సభ్యులు రచయిత విజయేంద్ర ప్రసాద్ ,కళ్యాణ్ మాలిక్ నటులు కాంచి లు గురువారం సాయంత్రం మంత్రాలయం కు వచ్చారు. వీరికి మంత్రాలయం సిఐ రామాంజులు స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట రఘువీరా , మోహన్ , శ్రీ చైతన్య , శివ కంరణ ప్రియ, సప్తమి , చౌదరి , వెంకటేష్ , మయూరి , మంగళగౌరి, విజయరఘువన్ , హెడ్ కాని సేటబుల్ ఆంజ నేయులు , కాని స్టేబుల్ రంగ స్వామి , తదిత రు లు ఉన్నారు.



## సర్వం వాసుదేవమయం అనే అఖండ జ్ఞానమే ముక్తికి ఏకైక మార్గనీ ప్రముఖ ధార్మిక ప్రవచకులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు





పాణ్యం, సెప్టెంబర్ 18 (శ్రీచక్ర): సర్వం వాసుదేవమయం అనే అఖండ జ్ఞానమే ముక్తికి ఏకైక మార్గమని, భారతీయ ఇతిహాసాలు, పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులన్నీ కూడా ఏకాత్మతా భావనను పెంచుతున్నాయని, ఆ భావననే దేశ ఐకమత్యానికి, పురోభివృద్ధికి కారణంగా నిలుస్తున్నదని ప్రముఖ ధార్మిక ప్రవచకులు, తి.తి.దే. వ్యాఖ్యాత డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మాభిచార పరిషత్తు ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తొగడ్చేడు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన ధార్మిక కార్యక్రమాలలో భాగంగా వారు శ్రీమద్రామాయణంపై సుదీర్ఘ ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, భజన గురువు వై. పి. బాలనాగిరెడ్డి, కాశిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అర్చకులు అనంతరామయ్య, బాలసుబ్బారెడ్డి భజన బృందం, సి. తులసమ్మ, సి. విజయమ్మ, మంగలి లక్ష్మీదేవి, కె విజయమ్మ, ఇ. దేవమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## మారం చేస్తున్నాడని విద్యార్థి చెంపపై కొట్టిన జీనియస్ గ్లోబల్ స్కూల్ డ్రైవర్....

-డిఇఓ శ్యాముల్ పాల్ విచారణ...
-యంఇఓ పర్యవేక్షణ లేకపోవడంతో ఘటన...
డిఇఓ శ్యాముల్ పాల్



మంత్రాలయం,సెప్టెంబర్ 18,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం జీనియస్ గ్లోబల్ ప్రైవేటు స్కూల్ లో ఎల్కెజి చదువుతున్న అయాన్ అనే విద్యార్థి పై డ్రైవర్ నరేష్ చెంపపై కొట్టారనే ఫిర్యాదు పై డిఇఓ శ్యాముల్ పాల్ తో పాటు తహసీల్దార్ కె. రమాదేవి ఎంఇఓ లు మొయినుద్దీన్ రాఘన్న లు విచారణ జరిపారు. బుధవారం జరిగిన ఘటన పై విద్యార్థి సంఘాల నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు గురువారం స్థానిక జీనియస్ గ్లోబల్ స్కూల్ లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి బస్సులో నుంచి కిందకు దిగాలని ప్రయత్నించగా ఎంత ఓదార్చినా మొండికేసిన నేపథ్యంలో డ్రైవర్ నరేష్ తన కుమారుడిన చెంప పై కట్టడంతో ఎర్రగా ఉన్న ముఖం కావడం వల్ల చేతి చారలు పడ్డాయని తండ్రి మెహబూబ్ తెలిపారు. ఏమైనా జరగరాని సంఘటన జరిగే డ్రైవర్ కే వస్తుందని భావించి కొట్టినట్టు డ్రైవర్ చెప్పారన్నారు. ఈ విషయం పై డ్రైవర్ కూడా క్షమించాలంటూ ప్రాధేయ పడ్డారని తండ్రి పేర్కొన్నారు. దీన్నే విద్యార్థి సంఘాల నాయకులు డ్రైవర్ కొట్టడం ఏంటని ప్రశ్నించగా డ్రైవర్ ను విధుల నుంచి తొలగిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ రాఘవేంద్ర తెలిపారు. రంగంలోకి దిగిన డిఇఓ శ్యాముల్ పాల్ అయాన్ చెంపపై కొట్టిన డ్రైవర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని యంఇఓకు డిఇఓ శ్యాముల్ పాల్ ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు స్కూలపై యంఇఓ పర్యవేక్షణ లేకపోవడంతో ఘటనకు కారణం అని డిఇఓ శ్యాముల్ పాల్ తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు జీనియస్ గ్లోబల్ ప్రైవేటు స్కూల్ దగ్గర వెళ్లి డిఇఓ శ్యాముల్ పాల్ ను అడ్డుకున్నారు. అవినీతి కి పాల్పడి ప్రైవేటు స్కూల్ కు అండగా నిలచిన యంఇఓ మోహినుద్దీన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తీసుకుంటామని డిఇఓ తెలిపారు. అనంతరం విద్యార్థి అయాన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా :రాత్రి వేళ గస్తీ పటిష్టం







కర్నూలు, సెప్టెంబర్ 18(శ్రీచక్ర): విజిబుల్ పోలీసింగ్ చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో ప్రజల భద్రత , రక్షణలో అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు ఌ రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఎటువంటి నేరాలు జరగకుండా ఎటిఎం కేంద్రాల వద్ద రాత్రి గస్తీని పటిష్ట చేశారు. పాత నేరస్థులు, పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న నేరగాళ్లు ఉంటే అరెస్టు చేసేలా మొబైల్ సెక్యూరిటి డివైజ్‌లతో వేలిముద్రలను సేకరిస్తున్నారు. పాత నేరస్థుల జాబితాతో పోల్చి చూస్తున్నారు. వారిని విచారిస్తున్నారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టారు.

## ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాలను ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య,







ఎమ్మిగనూరు,సెప్టెంబర్, 18 (శ్రీ చక్ర):- రైతులు పక్వానికి వచ్చిన ఉల్లిని గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలని, ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ,విక్రయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం సంబంధిత రైతులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి స్టాక్ పాయింట్ ఎక్కువగా ఉన్నందువలన రెండు రోజులు తాత్కాలికంగా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాల నిర్వహణ జరుగుతుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ కు 18 మంది రైతులు 1500 క్వింటాళ్లకు పైగా ఉల్లిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారన్నారు. రైతులు పక్వానికి, వచ్చిన ఉల్లిని మాత్రమే గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. రైతులు ఉల్లి పంట నాటిన 110 రోజుల తర్వాత పక్వానికి వచ్చిన తర్వాత కోత కోయాలని తక్కువ రోజుల్లో పంట కోత కోయడం ద్వార పంట సరిగ్గా ఉండదని, గిట్టుబాటు ధర సమస్యలు వస్తాయని ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం మార్కెట్ యార్డ్ లో ఉల్లి పంటను తీసుకుని వచ్చిన రైతులతో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పంట సాగు, ఉత్పత్తి, అమ్మకాల వివరాల పై ఆరా తీశారు. అనంతరం ఉల్లి నాణ్యతను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ పంటకాలం పూర్తయిన వాటినే కోత కోయాలని, పరిమితి చెందని వాటిని కోత కోయడం ద్వారా నష్టం వాటిల్లుతుందని రైతులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా ఉల్లిని ?ళి7:54 ఖఓ, 9/18/2025ఠి +91 97038 60909: ఆరబెట్టి, గ్రేడింగ్ చేసి మార్కెట్ యార్డుకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మార్కెట్ యార్డ్ ఆర్.జె.డి సి.రామాంజనేయులు, ఎమ్మిగనూరు తహశీల్దార్ శేషపాణి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చేదువాడాలో రెండవరోజు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్





కాజులూరు, సెప్టెంబర్ 18 (శ్రీచక్ర)భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు, సేవా పక్షోత్సవాలు కార్యక్రమం ప్రారంభోత్సవం 2వ రోజు నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కాజులూరు మండలం చేదువాడలో స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దుగ్గుదూరు పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్లు వై సుప్రియ,జి. స్వాతి ,చిన్న పిల్లల వైద్య నిపుణులు విహెచ్. సౌమ్య, సి హెచ్ ఓ బి. సూర్య కుమారి, హెచ్ ఎస్ డి సుబ్బారావు పిహెచ్ సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు క్యాన్సర్ స్కానింగ్, మధుమేహం, రక్తపోటు, స్త్రీలకు సంబంధించిన వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్లల వైద్యనిపుణులు పాఠశాల విద్యార్థులకు మరియు గ్రామంలోని వివిధ రకాల అనారోగ్య సమస్యలు కలవారిని పరీక్షించి తగిన సలహాలు సూచించారు మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజులూరు మండల పరిషత్ అధికారి జి. రాంబాబు పాల్గొని కార్యక్రమం యొక్క వివరాలను తెలియజేశారు బిజెపి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ వైద్యాధికారులతో మాట్లాడి ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే సద్భావంతో నరేంద్ర మోడీ కార్యక్రమం బుధవారం ప్రారంభించి, మీ ఆరోగ్యం కోసం కార్యక్రమం ఏర్పాటు చేశామని అందరూ సహకరించి పరీక్షలు చేయించుకోవాలని, మహిళ దగ్గర మాట తీసుకున్నారని, కావున కాజులూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ మహిళలందరికీ తెలిసేలా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంజా దేవి సూరిబాబు , సేవా పక్వాడ్ మండల కన్వీనర్ పోలిశెట్టి శ్రీనివాస్, కో కన్వీనర్ జక్క శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, దేవు పట్టాభి, తలాటం అమ్మాజీ, కూటమి నాయకులు రెడ్డి శేషారావు, గుబ్బల నాగేంద్ర, పెంకె నరేంద్ర కుమార్, ఇందుర్తి శ్రీనివాసు, పాలిక సుబ్రహ్మణ్యం, వాసంశెట్టి చిన్నబాబు, గంజా మోహన్, పులగల హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కన్నీరు తెప్పిస్తున్న రొయ్యలు



ఏలూరు, సెప్టెంబర్ 18, ఇన్నాళ్లు కాసుల వర్షం కురిపించిన రొయ్యల పెంపకం నేడు కన్నీరు తెప్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో రొయ్యల పెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో పాటు మరొక వైపు రొయ్యల పెంపకం ఖర్చులు విపరీతంగా పెరిగి పోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలకు మాత్రం వారి సమస్యలు పట్టడం లేదు. ఎగుమతులు ప్రస్తుతం పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, యూరప్ దేశాలు రొయ్యలపై ఎక్కువ పన్నులు వేసేయడంతో చాలా ఆర్డర్లు రద్దయిపోయాయి. ఈ కారణంగా రాష్ట్రానికి దాదాపు ఇరవై ఐదు కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు.రొయ్యల పెంపకంలో వినియోగించే ఫీడో, వినియోగించే మందులు, విద్యుత్తు ఛార్జీలతో ఖర్చు తడిసి మోపెడవుతుంది. తీరా రొయ్యల పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర లభించడం లేదు. గత కొన్ని రోజులుగా ఎగుమతులు నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్ లో ఉత్పత్తి అయ్యే రొయ్యలకు విదేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉండేది. కానీ అన్ని దేశాలు రొయ్యల ఎగుమతులపై పన్నులు పెంచడంతో దిగుమతులపై ప్రభావం పడింది. దీంతో దేశీయ మార్కెట్ లో రొయ్యలను విక్రయిస్తుండటంతో ధరలు కిందకు పడిపోయాయి.రొయ్యలు ధరలు భారీగా పడిపోవడంతో పెట్టుబడులు తిరిగి రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొంతమంది రైతులు అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో రొయ్య పిల్లలను సరఫరా చేసే హేచరీస్, ప్రాసెసింగ్ యూనిట్లు కూడా తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. రొయ్యల కు డిమాండ్ తగ్గిపోవడంతో ఆ ప్రభావం రవాణా, పోర్టు వంటి వాటిపై కూడా పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని, రొయ్యలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతులకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని, ఫీడ్, మందులు సబ్సిడీ ప్రాతిపదికన అందించాలని కోరుతున్నారు.

# గత ప్రభుత్వంలో మీరెందుకు రోడ్డు ఎక్కలేదు

**గత ప్రభుత్వంలో నిర్లక్ష్యమే ఈరోడ్డుకి ఈపరిస్థితి**
**మంత్రి సుభాష్ ని విమర్శించే అర్హత మీకు లేదు**
**జనసేన యువత అధ్యక్షులు: కూనపరెడ్డి**





కాజులూరు, సెప్టెంబర్ 18( శ్రీచక్ర)గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన కుయ్యేరు- గొల్లపాలెం రోడ్డు ఈ దుస్థితి రావడానికి ప్రధానంగా వైసిపి ప్రభుత్వం ప్రజాప్రతినిధులే నని అలాంటి వైసిపి నాయకులు తమ ఉనికిని కాపాడు కోవడానికి వంటా వార్పు అని కార్యక్రమం చేపట్టి జేఏసీ చేసింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ పేర్కొన్నారు.ఈమేరకు గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీరు పదవుల్లో ఉండి కూడా రోడ్డుని ఎక్కడ కక్కడే తవ్వేసి గోతులు పెట్టి వదిలేస్తే మీరేం చేశారని ధ్వజమెత్తారు. ఆనాడు మీరు ఎందుకు నిల తీయలేదు అప్పుడు రోడ్డు వేయాలని మీకు అధికారం ఉన్నప్పుడు అనిపించలేదా ?గత ప్రభుత్వం పని చేయలేదు కనుకే ప్రజలు మా కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి భారీ మెజార్టీతో నెగ్గించడం జరిగింది. వాళ్ల నమ్మకాన్ని మేము వమ్ము చేయకుండా త్వరలోనే రోడ్డు పూర్తి చేసి నిలబెట్టుకుంటాము. ఇప్పటికే కాజులూరు మండలానికి సంబంధించిన లింకు గ్రామాలైనటువంటి కొన్ని గ్రామాలకి ఎప్పటినుంచో సంవత్సరాలు తరబడి గత పాలకులు పట్టించుకోని రోడ్లను కూడా ఈరోజు తారు రోడ్లుగా కూటమి ప్రభుత్వం వేయడం జరుగుతుందని మీకు తెలియదా ? అవి మీ కంటికి కనిపించడం లేదా ? మంత్రి వాసంశెట్టి సుభాష్ నికూటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి మీకు లేదు ఏది ఏమైనా గత ప్రభుత్వంలో పాలకులు చేసిన తప్పిదాలే ఈ రోడ్డుకి ఈ పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర వాసంశెట్టి సుభాష్ ఈ రోడ్డు విషయంలో ఒక కమిట్మెంట్తో పనిచేస్తున్నారని అందులో భాగంగానే మంత్రి సుభాష్ ఆ రోజు అయితపూడిలో డేట్ తో సహా చెప్పడం జరిగిందని దాన్నే మీరు పదే పదే లేవనెత్తడం కరెక్టా? భారీ ప్రాజెక్టుతో కూడిన ఈ రోడ్డు పనులు మరొకరికి మార్చడానికి వీలుండదని మీకు తెలుసా? పాత కాంట్రాక్టరే చేయాలన్న నిబంధనలో ఉన్న కారణంగానే ఈ పనులు ఏ విధంగా చేయించి పూర్తి చేయాలో అన్న ఆలోచన సంకల్పంతో మంత్రి సుభాష్ పట్టదలాలతోనే ఉన్నారని శివకృష్ణ పేర్కొన్నారు.అది మీలాంటి వ్యక్తులకు తెలియకపోవడం విడ్డూరమని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోకపోగా మీ ఉనికిని కాపాడుకోవడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు . గత ప్రభుత్వంలో రోడ్డు పనులు ప్రారంభించి సుమారు మూడు సంవత్సరాలు కాలయాపన చేసి ఇలా రోడ్డు ఎక్కడం ఎంతవరకు కరెక్ట్ అని మీవిజ్ఞతకే వదిలేస్తున్నాని , ఆరోజే మీరు ఇలాంటి కార్యక్రమం చేసినట్లయితే ఎప్పుడో ఈ రోడ్డు పూర్తయ్యేది అలా చేయకుండా ఈరోజు ఇలా చేయడం ఎంతవరకు సబబు అని శివకృష్ణ ప్రశ్నించారు. గత వైసీపీలో మంత్రిగా పనిచేసిన చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ దొరుకునా ఇటువంటి సేవ అంటూ ప్రజల్లోకి వచ్చి ఈ ఐదు ,మరో ఐదు,ఇంకో ఐదు సంవత్సరాలు తామే ప్రజా సేవకులు అంటూ గొప్పలు చెప్పిన ఆయన ఈరోజు కాజులూరు మండంలో ఈ రహదారికి ఈ దుస్థితికి తీసుకొచ్చిన క్రెడిట్ ఆయనకే దక్కుతుందని చెప్పాలి. ఆరోజు కచ్చితంగా మంచి నిర్ణయంతోరోడ్డు పనులు చేయించి ఉంటే ఇలాంటి పరిస్థితి నేడు కాజులూరు ప్రజలకు వచ్చి ఉండేది కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే ఆపదంటే ఎవరైనా వచ్చి సహాయం కోసం కోరితే ఆలోచించకుండా పార్టీలకు అతీతంగా ఆర్థిక సహాయంతో పాటు ప్రజాసేవ చేసుకుంటున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎదుగుదలని చూసి ఓర్వలేక ఏ విధంగానైనా తమ ఉనుకుని కాపాడుకోవాలని ప్రత్యర్థులు చేస్తున్న కుట్రలను ప్రజలైతే మాత్రం కచ్చితంగా గమనిస్తున్నారని ఆయన అన్నారు .ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతైనా ఉంది కానీ మా కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పంది కూడా చేయటానికి ఈ రోజు సిద్ధంగా ఉందని కల్లబొల్లి మాటలు అయితే చెప్పి ప్రజలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోని మోసం చేయడం తెలియని మా జనసేన అధినేత , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయసాధనలో ఒక కమిట్మెంట్తో మేము ముందుకు వెళ్తున్నామని మరొక్కసారి చెప్పడానికి మేము గర్వపడుతున్నామని శివకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో కాజులూరు ఎంపిటిసి సభ్యులు షేక్ బాబ్జి షాహెబ్,గరగ కొండలరావు,వాసిరెడ్డి శ్రీను,పంపన కోదండపాణి,గుంటముక్కల మహేంద్ర కుమార్,కోటిపల్లి లక్ష్మణ్వాసిరెడ్డి గంగరాజు,పడాల కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారిన సిమెంట్ రోడ్డు నిర్మాణం

సంగం .సెప్టెంబర్ .18. శ్రీ చక్ర.మండలంలోని జెండా ది బ్బ గ్రామ పంచాయతీ పరిధిలోని మైనారిటీ కాలనీలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డు నిర్మాణం పై స్థానికుల మధ్య గొడవలు మొదలైనాయి. వివరాల్లోకి వెళితే గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఈ పంచాయతీ పరిధిలోని 10 ఎకరాల నిర్మాణంలో లేఅవుట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమయంలో ఆ లేఅవుటుకు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేసుకునేందుకు సిమెంట్ రోడ్డు నిర్మాణం లేఅవుట్ యజమానులు ఏర్పాటు చేశారని అక్కడ స్థానికులు తెలిపారు. ఆ సమయంలో సచివాలయం సిబ్బంది కానీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గాని. ఆ సమయంలో ఉన్న పంచాయతీ సెక్రెటరీ కానీ పనులు జరిగే సమయంలో ఏ ఒక్కరూ ఆ ప్రదేశానికి రాలేదని మైనారిటీ నాయకులు తెలుపుతున్నారు. ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొందరు ఆ పంచాయతీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను ఆపివేయాలని గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఫిర్యాదు చేయడం జరిగింది అని స్థానికులు తెలిపారు. విచారణకు వచ్చిన పంచాయతీరాజ్ మండల అధికారులు స్థానికుల సమాచారం కొరకు వివరాల్ అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నది. అసలు విషయం ఇక్కడ బయటపడింది. పది ఎకరాల లేఅవుట్ నిర్మాణం చేసిన యజమానులు సిమెంట్ రోడ్డులను తమ సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణం పనులకు సంబంధించి స్థానిక పంచాయతీ సెక్రెటరీ వైయస్సార్ పార్టీ నాయకులు కుమ్మక్కయి బిల్లులు మంజూరు చేసుకున్నారని స్థానిక గ్రామస్తులు తెలిపారు. ప్రైవేటు వ్యక్తులు రోడ్డు నిర్మాణం పనులు చేస్తే అధికారులు మెజర్మెంట్ చేయకుండా కొలతలు వేయకుండా ఈ నిర్మాణానికి సంబంధించి బిల్లులు ఎలా చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు నిర్మాణం పనులు అయిన అనంతరం విజిలెన్స్ అధికారులు క్వాలిటీ కంట్రోల్ అధికారులు వచ్చి పరిశీలించిన తర్వాత పంచాయతీరాజ్ అధికారులు బిల్లులు మంజూరు చేయాల్సి ఉండగా ఎలాంటిది ఏమీ జరగకుండానే బిల్లులు ఎలా మంజూరు చేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం ఏ గ్రాండ్ లో మంజూరయ్య



చేశారు. ఎన్ని లక్షలు బిల్లులు చేసుకున్నారో వైయస్సార్ పార్టీ నాయకులతో అధికారులు ఎలా కుమ్మక్కయ్యారు వివరాలు తెలియాలంటే ఈ రోడ్డు నిర్మాణం పై విచారణ తరిపించాలని శ్రామికులు కోరుతున్నారు. పంచాయతీ తీర్మానం లేకుండా ఎంబుక్కు ఎలా చేస్తారు. పంచాయతీ ఉపసర్పంచ్ నరేష్ ఆవేదన వ్యక్తపరిచారు. అధికారం ఎవరిదైనా పార్టీ ఎవరిదైనా పంచాయతీ రూల్స్ ప్రకారము కచ్చితంగా తీర్మానం చేయాల్సి ఉందని అలాంటిది ఈ సిమెంటు రోడ్డుపై తీర్మానం లేకుండా ఎం బుక్ ఎలా చేస్తారో తెలపాలని పంచాయతీరాజ్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేసి ఏ రోడ్డు నిర్మాణం పై విచారణ విజిలెన్స్ అధికారులతో చేస్తేనే తప్పు చేసిన అధికారులకు గుణపాఠం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై లేఔట్ యజమాని వాళ్ళిద్దరిని వివరణ కోరగా పాము అవసరాల నిమిత్తం రోడ్డు నిర్మాణం చేశామే తప్ప పంచాయతీ వాళ్ళు ఏం చేసుకున్న తమకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. మాకు రహదారి అవసరం అందుకే మేము సిమెంట్ రోడ్లు వేసాము అప్పుడు వైయస్సార్ పార్టీ నాయకులు అధికారులు బిల్లులు పెట్టుకున్న విషయం తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ అధికారి మాట్లాడుతూ లేఔట్ కి సంబంధించిన రోడ్డు నిర్మాణం కాదని అధికార పూర్వకంగా పంచాయతీ పరంగా ప్రభుత్వానికి సంబంధించిన రోడ్డు నిర్మాణం అని చేర్చి చెప్పారు . దీంతో ఆ రోడ్డు నిర్మాణం వివాదాస్పదంగా మారి స్థానికల మధ్య గొడవలకు కారణం అవుతున్నదని స్థానికులు తెలిపారు

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**టమోటా,ఉల్లి రైతులను పట్టించుకోని ప్రభుత్వం.**
**హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు ఎవరు హయాంలో ఎక్కువ విడుదల చేశారో తేల్చండి.**
**మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జిట్టా లక్ష్మీదేవి,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్**

తుగ్గలి:ఉల్లి,టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని,పత్తికొండ నియోజకవర్గంలో టమోటా,ఉల్లి పంటల కు ఎంత గిట్టుబాటు ధర కల్పించారో మార్కెట్ యార్డ్ చైర్మన్ తెలియజేయాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జిట్టా లక్ష్మీదేవి,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ అన్నారు.గురువారం జి.ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి రైతుల పక్షాన నిలబడితే టిడిపి నాయకులు జీర్ణించుకోలేక ఆమెపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.టమోటా పంటకు గిట్టుబాటు ధర లేక పత్తికొండ మార్కెట్ నందు టమాటాలను రైతులు నేలపై చల్లిన విషయం తెలియదా అని ప్రశ్నించారు.టిడిపి హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతులకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నష్టపరహారం చెల్లించారన్నారు.ప్రస్తుతం గిట్టుబాటు ధర లేక ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందన్నారు.రైతుల అభివృద్ధి కోసం పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు అప్పటి ఎమ్మెల్యే శ్రీదేవి భూమి పూజ చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కోసం మూడుసార్లు భూమి పూజ చేసి ఒక మీటర్ కాలువ కూడా త్రవ్వలేదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.శ్రీదేవి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హంద్రీనీవా ప్రాజెక్టు నుండి చెరువులకు పైప్లైన్ ద్వారా నీళ్లు పంపింగ్ చేసే నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులకు చేతనైతే ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు నిధులు హంద్రీనీవా ప్రాజెక్టుకు విడుదలయ్యాయో సంబంధిత అధికారుల చేత వివరాలు తెలియజేయాలని తెలిపారు.రైతుల అభివృద్ధి కోసం మొట్టమొదటిసారిగా రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.అలాగే రైతులకు ఉచితంగా పంటల బీమా సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.గతంలో రైతులు విత్తనాల కోసం మందులు కోసం పట్టణాలకు వెళ్లి అనేక ఇబ్బందులు గురయ్యారని,అయితే నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అంటూ గ్రామ స్థాయిలోనే రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం ఏ పథకం పెట్టారో తెలుగుదేశం నాయకులు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో కూటమి నాయకులు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు 20,000 ఇస్తామని చెప్పి, ఎన్నికల ముగిసిన తర్వాత ఒక సంవత్సరం ఇవ్వకుండా,ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంతో కలిపి 20 వేలు ఇస్తానని తెలపడం రైతులను మోసం చేసినట్టు కదా అని వారు అన్నారు.అలాగే దాదాపు 20 శాతం మంది రైతులకు చుక్కల భూములంటూ,ప్రభుత్వ భూములు అంటూ,రైతులకు అన్నదాత సుఖీభవ నిధులను ఎగరగొట్టలేదా అని వారన్నారు.ఇకనైనా టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం మానుకొని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు తెలియజేశారు

# లండన్ ను చుట్టేస్తున్న లోకేష్

విజయవాడ, సెప్టెంబర్ 18, ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన తరచూ విదేశాల్లో పర్యటిస్తూ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలుస్తున్నారు. ఇలా కలిసే క్రమంలో చాలామంది పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నారా లోకేష్ లండన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో పెట్టుబడి పెట్టబోయే పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నారు. కేవలం పెట్టుబడులను ఆకర్షించేందుకు మాత్రమే నారా లోకేష్ లండన్ పర్యటన కొనసాగుతోంది. మరోవైపు తన పర్యటన విజయవంతంగా జరుగుతున్నట్టు నారా లోకేష్ స్వయంగా తన ట్విట్టర్



ఖాతా ద్వారా తెలిపారు. లోకేష్ పర్యటన ఆంధ్రప్రదేశ్లో కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విశాఖ సమ్మిట్ కు ప్రచారంగా.. విశాఖలో త్వరలో ఏపీ ప్రభుత్వం పార్టనర్షిప్ సమ్మిట్–2025 నిర్వహిస్తోంది. నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ఈ సమ్మిట్ కు సంబంధించి లండన్ లో లోకేష్ భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సమ్మిట్ ను భారత ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్, ఏపీ ప్రభుత్వం, కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. లండన్ లో పెట్టుబడుదారులను ఆకర్షించేందుకుగాను సుమారు 150 మంది పెట్టుబడిదారులతో ఈ రోడ్ షో కొనసాగనుంది. ముఖ్యంగా లోకేష్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్, ఫిన్ టెక్, ఫార్మా, హెల్త్ కేర్, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడ్ టక్ వంటి రంగాలపై దృష్టి పెట్టారు. ఈ రంగాలలో ఏపీలో ఉన్న అవకాశాలను వివరించే ప్రయత్నం చేశారు. లోకేష్ లండన్ పర్యటన విజయవంతంగా జరుగుతోంది. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణాన్ని ఆయన వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా చంద్రబాబు విజన్, డిజిటల్ గవర్నెన్స్, ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విధానాలను అక్కడి పారిశ్రామికవేత్తలకు వివరిస్తున్నారు. ఈ రోడ్డు షో ద్వారా పెట్టుబడులను ఆకర్షించి.. కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నదే లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. గత ఏడాది అమెరికాలో పర్యటించారు నరా లోకేష్. శాన్ ఫ్రాన్సిస్కో లో కూడా ఇలాంటి ప్రచారాలు నిర్వహించారు. అప్పట్లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శాంతను నారాయణన్ తో సమావేశం అయ్యారు. దీంతో కొన్ని సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధపడ్డాయి. ఆ మధ్యన లోకేష్ సీఎం చంద్రబాబు తో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లారు. కొన్ని సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. ఇప్పుడు తాజాగా లండన్ పర్యటన ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# వైసీపీ ఓటర్లపై కమలం గురి

కాకినాడ, సెప్టెంబర్ 18, ఇదే సరైన సమయం. వైసీపీతో మనకు ఎలాంటి చీకటి ఒప్పందం లేదు. అంతర్గత దోస్తీ అంతకంటే లేదు. ఈ విషయం ఏపీ ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి. ఏపీలో కాషాయం బలపడాలంటే ఫ్యాన్ పార్టీ ఓటు బ్యాంకు మనకు టర్న్ కావాల్సిందే. వైసీపీ ఓటర్లు బీజేపీ వైపు మళ్లాలంటే ఆ పార్టీపై సాఫ్ట్ కార్నర్ ఉంటే కుదరదు. వైసీపీకి ఇచ్చి పడేస్తేనే ఏపీ పొలిటికల్ పిచ్లో సెట్ అయిపోవచ్చు. ఇప్పుడిదే ప్లాన్తో ఉందట బీజేపీ. మొన్నటి దాక పొత్తులు..మద్దతు అంటూ ఊగిసలాడిన కమలనాథులు నవ్యాంధ్రలో బలపడడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట. వైసీపీ అపోజిషన్లో ఉన్నప్పుడే ఆ పార్టీని మరింత వీక్ చేస్తే..టీడీపీకి షిఫ్ట్ కాని వైసీపీ ఓటర్లంతా తమకు వైపు మళ్లుతారని లెక్కలు వేసుకుంటున్నారట. ఈ పొలిటికల్ గేమ్తోనే ఏపీ సెంట్రిక్గా పెద్ద గేమ్ స్టార్ట్ చేసిందట బీజేపీ. వైసీపీని బీజేపీ రాజకీయంగా దూరంగానే పెడుతోంది. 2024 ఎన్నికల వేళ కూడా గుంటూరులో జరిగిన సభలో మోదీ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి ప్రభుత్వం అని నాడు బీజేపీ పెద్దలు అన్నారు. అదే నిజమని ఇప్పుడు మరోసారి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విశాఖ వేదికగా వైసీపీ మీద తీవ్ర వ్యాఖ్యలే చేశారు. ఈ సారి ఇంకాస్త డోస్ పెంచారనే చెప్పొచ్చు. 2024 ఎన్నికల్లో ఏపీలో అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపారని..వైసీపీది అసమర్థ అస్తవ్యస్తమైన పాలన అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మోదీ, అమిత్షాతో సహా బీజేపీ అగ్రనేతలెవరూ ఇప్పటివరకు ఈ స్థాయిలో వైసీపీని టార్గెట్ చేయలేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో నడ్డా చేసిన కామెంట్స్ ఇప్పుడు కమలం క్యాడర్లో జోష్ను నింపుతున్నాయి. వైసీపీని ఒక డెత్ ట్రాప్గా అభివర్ణించారు నడ్డా. కూటమిగానే ఉంది. కేంద్రంలో టీడీపీ, జనసేన ఎంపీల మద్దతుతోనే అధికారంలో కొనసాగుతోంది బీజేపీ. అయితే ఏపీలో ఒంటరిగా బలపడి డిసైడింగ్ ఫ్యాక్టర్గా ఉండాలని..అవసరమైతే సొంతంగా అధికారంలోకి వచ్చేంత స్ట్రాంగ్ కావాలని కలలు కంటోంది కమలం పార్టీ. ఇప్పుడు తమ బలం పెంచుకోవడానికి..కూటమిగానే ఉంటామంటోంది. అలా అని రాజకీయ



వ్యూహాల విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. కూటమిని డిస్ట్రబ్ చేయకుండా..సొంతంగా బలపడాలంటే వైసీపీని టార్గెట్ చేయడం తప్ప మరో మార్గం లేదని డిసైడ్ అయిపోయింది కమలం పార్టీ. వైసీపీకి 40 శాతం ఓటింగ్ ఉంది. ఆ పార్టీ ఓటు బ్యాంకును తమవైపునకు తిప్పుకునే స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందుకు అనుగుణంగా గతంలో ఏ బీజేపీ జాతీయ నాయకుడు చేయని విధంగా జేపీ నడ్డా వైసీపీని టార్గెట్ చేశారు. ఏకంగా వైసీపీని ఎమ్మెల్సీనే చేర్చుకుని..గత వైసీపీ పాలనపై నడ్డా సహా నేతలంతా తీవ్ర విమర్శలు చేయటం హాట్ టాపిక్గా మారింది. ఆ 40 శాతం పొలిటికల్ వాక్యూమ్ మీదే కమలనాథులు ఫోకస్ పెట్టినట్లు క్లియర్ కట్గా అర్థమవుతోంది. వైసీపీ విషయంలో సాఫ్ట్ కార్నర్తో ఉన్నా.. విమర్శలు చేయకుండా ఉన్నా తమకే నష్టమని భావిస్తున్నారట బీజేపీ నేతలు. భవిష్యత్లో వైసీపీ బలపడటం, తిరిగి అధికారంలోకి రావడమన్న సంగతి తర్వాత..ఇప్పుడు ఏపీలో మనం బలపడాలి. అంతకంటే ముందు ఏపీ ప్రజలు మనల్ని నమ్మాలని పెద్ద వ్యూహమే రచిస్తున్నారట. ఇక నుంచి మీటింగ్ ఏదైనా..విషయం మరేదైనా వైసీపీ టార్గెట్గా అటాక్ మొదలు పెట్టకపోతే పొలిటికల్గా పికప్ అవడం కష్టమని లెక్కలు వేసుకుంటున్నారట. కూటమిలోనే ఉన్నా.. జగన్తో బీజేపీ అగ్రనేతలకు సన్నిహిత సంబంధాలున్నాయని ఇన్సైడ్ టాక్ నడుస్తుంటుంది. జగన్ మీద బీజేపీ ఏ యాక్షన్ తీసుకోవడం లేదు.. తీసుకోలేదన్న గుసగుసలు ఉన్నాయి. వీటన్నింటికి చెక్ పెడుతూ ఏపీలో తమ రాజకీయ శత్రువు వైసీపీనే అని బీజేపీ క్లియర్ కట్గా చెప్పేస్తోంది. ఆ పార్టీ ఓటు బ్యాంకు టార్గెట్గానే ఫ్యూచర్ ప్లాన్స్ ఉంటాయని కమలనాథులు చెప్పకనే చెప్తున్నారు. ఇప్పటికే ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్..రాయలసీమ నుంచే తన పర్యటనలకు శ్రీకారం చుట్టారు. జగన్ ఇలాకాగా, వైసీపీ కంచుకోటగా పేరున్న రాయలసీమలో ఆ పార్టీ ఓటు బ్యాంకులో చీలిక తెస్తే వైసీపీ వీక్ అయి తమకు కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు. వైసీపీ ఓటు బ్యాంకును తమవైపునకు టర్న్ చేసుకోవాలని బీజేపీ వేస్తున్న ఎత్తులు వర్కౌట్ అవుతాయో లేదో చూడాలి మరి.

# గంటా అవకాశం కోసం ఎదురుచూపులు



విశాఖపట్టణం, సెప్టెంబర్ 18, గంటా శ్రీనివాస్. కాపు సామాజికవర్గానికి చెందిన నేత. ఏపీ పాలిటిక్స్లో ఆయన రూటే సెపరేటు. గెలిచిన చోటు నుంచి తిరిగి పోటీ చేయకపోవడం ఆయన ప్రత్యేకత. అయితే అందుకు భిన్నంగా భీమిలి నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు గంటా. ఇప్పటివరకు ఓటమి ఎరుగని నేతగా పేరున్న ఆయన గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. కాకపోతే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి కూడా సొంత నియోజకవర్గానికే పరిమితయ్యే పరిస్థితి ఉందట. ఇప్పుడు మళ్లీ మంత్రి కావాల్సిన జాతకం అయితే..బొమ్మ తిరగబడినట్లు అయిందట పరిస్థితి. అయితే టీడీపీ అధిష్టానంతో గంటాకు టర్మ్స్ అంత బాలేవట. అందుకే మొన్నటి ఎన్నికల ముందు అయితే భీమిలీ టికెట్ కోసం ఆయన తీవ్ర ప్రయత్నాలే చేశారట. టీడీపీ అధిష్టానం ఆయనకు నో కాన్ఫిడెన్స్ బోర్డు పెట్టేసిందని, ఇప్పట్లో దాన్ని మార్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, గంటా మధ్య దూరం బహిరంగ రహస్యం. ఇటీవల భీమిలి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఇద్దరు కార్పొరేటర్లు గళం విప్పితే మందలించాల్సిన జిల్లా నాయకత్వం దానికి విస్తృతమైన ప్రచారం కల్పించడంతో పాటు హైకమాండ్ వరకు మోసిందట. ఇక విశాఖ నుంచి విజయవాడకు విమాన సర్వీసులు కుదించడంపై గంటా పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ చర్చకు దారి తీసింది. హైకమాండ్ ఆయన తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది.

ఇలాంటివన్నీ పార్టీ పెద్దలతో ఆయనకు గ్యాప్ పెంచడానికి రీజన్స్గా మారాయట. అయితే ఇదంతా ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, బ్యాక్గ్రౌండ్ కూడా గట్టిగానే ఉందంటున్నారు. 2014–19 మధ్య చంద్రబాబు క్యాబినెట్లో ఊఖీఆ మంత్రిగా పనిచేశారు గంటా. అప్పట్లో పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో వర్గ పోరు నడిచింది. విశాఖ భూకుంభకోణం సహా అనేక అంశాలపై అయ్యన్న, గంటాల మధ్య వార్ పీక్స్లో నడిచింది. అధినాయకత్వంతో విభేదించడం, అలకపూనడం వంటి చర్యలు గంటా మీద చంద్రబాబుకు ఒక అభిప్రాయం ఏర్పడటానికి కారణం అయ్యాయంటున్నారు. ఇక 2019లో టీడీపీ ఓడిపోయినా విశాఖ జిల్లాలో మాత్రం నాలుగు సీట్లు గెలుచుకుంది. వీటిలో గంటా విజయం సాధించిన విశాఖ నార్త్ ఒకటి. అప్పట్లో గంటా శ్రీనివాస్ తమను లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం టీడీపీ పెద్దల్లో బలంగా ఉందట. అందుకు తగ్గట్టే అధినేత కార్యక్రమాలకు దూరంగా ఉండేవారాయన. హైకమాండ్ ఫోన్లకు అందుబాటులో లేకపోవడం, నియోజకవర్గ బాధ్యతలు ఇంచార్జ్ చేతుల్లో పెట్టేయడం వంటివి టీడీపీ పెద్దల దృష్టిలో ఆయన పలుచన కావడానికి కారణం అయ్యాయట. అదే సమయంలో గంటా వైసీపీకి దగ్గరవుతున్నారని, ఫ్యాన్ పార్టీ గూటికి చేరేందుకు ముహూర్తం కూడా పెట్టేసుకున్నారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ వార్తలను గంటా ఖండించకపోవడంలో కూడా టీడీపీ పెద్దలకు నచ్చలేదట. అంతేకాదు రుషికొండ వివాదం, చంద్రబాబు అరెస్ట్, లోకేశ్ పర్యటనల్లో జరిగిన వివాదంపై కూడా గంటా రియాక్ట్ కాలేదు. ఈ అంశాలే ఆయనకు టీడీపీ పెద్దలతో గ్యాప్కు దారి తీశాయట. దీంతో పొలిటికల్ ప్లాన్స్ వేయడంలో దిట్ట అయిన గంటా ఇప్పుడు స్టైల్ మార్చారట. తొందరగానే తత్వాన్ని గ్రహించి..ఇప్పుడు చంద్రబాబు, లోకేష్ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారట. వైసీపీపై ఘాటు విమర్శలు చేస్తూ చంద్రబాబు దృష్టిలో పడేందుకు తాపత్రయ పడుతున్నారట గంటా. గతంలో పార్టీ పెద్దలు జిల్లాకు వస్తే కూడా లైట్ తీసుకున్న గంటా ఇప్పుడు ఎదురెళ్ళి మరీ స్వాగతం పలికే వరకు వచ్చిందట వ్యవహారం. ఈ మధ్య లోకేశ్ తరచూ విశాఖలో పర్యటిస్తున్నారు. గతానికి భిన్నంగా గంటా శ్రీనివాస్ ఎయిర్ పోర్టుకు వెళ్లి మరీ స్వాగతం పలుకుతుండటాన్ని చూసి సొంత పార్టీ నేతలే అవాక్కవుతున్నారట. తాజాగా రెండు రోజుల పర్యటన కోసం విశాఖకు వచ్చిన లోకేశ్తో కలిసి ఒకే వేదికను పంచుకున్నారు గంటా. భీమిలి నియోజకవర్గంలోని ఓ స్కూల్స్లో ఏఐ ల్యాబ్స్ను ప్రారంభించడం కొంత సానుకూలతగా భావిస్తున్నారు. ఇక ఒకే పార్టీలో ఉన్నా ఇన్నాళ్లు ఉప్పునిప్పులా కనిపించిన అయ్యన్న, గంటాలు ఈ మధ్యే యాదృచ్ఛికంగా కలిశారు. ఓ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్పీకర్తో మర్యాదపూర్వక కరచాలనం చేశారు గంటా. ఇవన్నీ ఒక్కొక్కటిగా పేర్చుకుని చూసుకుంటే మాజీ మంత్రికి ఆలస్యంగా తత్వం బోధపడినట్టే కనిపిస్తోందంటున్నారు రాజకీయ పరిశీలకులు. త్వరలో క్యాబినెట్ విస్తరణ జరిగితే చోటు దక్కించుకునే ప్లాన్తో పాటు..వచ్చే ఎన్నికల నాటికి తన కుమారుడు రవితేజ కోసం ఇప్పటి నుంచే ప్లాట్ ఫామ్ రెడీ చేయాలనుకుంటున్నట్టు చెబుతున్నారు గంటా. ఇప్పటికే భీమిలి పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు సన్నాఫ్ గంటా. అలా మెల్లిగా రవితేజను లోకేశ్ టీమ్లో చేర్చగలిగితే..ఇక సమస్య ఉండబోదన్నది భీమిలి ఎమ్మెల్యే వ్యూహంగా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా ఆయనలో వచ్చిన ఈ మార్పుపై మాత్రం పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

# టీడీపీకి మరో గవర్నర్ పదవి

విజయవాడ, సెప్టెంబర్ 18, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీకి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మరో బిగ్ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. కూటమి గా ఏర్పడిన గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో సూపర్ సక్సెస్ సాధించిన తర్వాత టీడీపీకి బీజేపీ వరస ఆఫర్లు ఇస్తుంది. అందులో భాగంగా కేంద్రంలో రెండు ముఖ్యమైన మంత్రి పదవులు ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాలుగా ఆర్థిక సాయం అందిస్తుంది. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు వెనువెంటనే గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అప్పులు చేయడానికి అవసరమైన అనుమతులను కూడా వేగంగా ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి చేయూతగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుంది. దీంతో పాటు తాజాగా మరొక కీలమైన కబురు కేంద్ర బీజేపీ నుంచి వచ్చినట్లు తెలిసింది. విశాఖలో యోగాడే అద్భుతంగా నిర్వహించిన చంద్రబాబుకు ప్రధాని మోదీ గిఫ్ట్ ల మీద గిఫ్ట్ లు ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందులో భాగంగానే ఇప్పటికే ఏపీకి రెండు గవర్నర్ పదవులు ఇచ్చాయి. ఒకటి బీజేపీకి చెందిన హరిబాబుకు గవర్నర్ పదవి లభించగా, మరొకటి టీడీపీకి చెందిన అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి దక్కింది. సీనియర్ నేతగా ఉన్న అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పుడు టీడీపీకి మరొక గవర్నర్ పదవి ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖం వ్యక్తం చేసిందన్న సమాచారం అందడంతో ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. చాలా మంది సీనియర్లు... టీడీపీలో చాలా మంది సీనియర్లకు గత ఎన్నికల్లో టిక్కెట్లు లభించలేదు. కొందరు టీడీపీ సీనియర్లు పార్టీలో తొలి నుంచి సేవలు అందించారు. వయసు పెరిగి పోవడంతో వారి సేవలను పార్టీకి కాని, మరొక రూపంలో కానీ వినియోగించుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యోచిస్తున్నారు. అందులో యనమల రామకృష్ణుడు పేరు వినిపించినప్పటికీ దాని విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయి. యనమల కుటుంబానికి ఇప్పటికే చాలా పదవులు ఇచ్చారు. అదే సమయంలో యనమల తనకు రాజ్యసభ పదవి కావాలని కోరుతున్నారు. అందుకే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్న కేఈ కృష్ణమూర్తి పేరును చంద్రబాబు నాయుడు పరిశీలిస్తున్నట్లు సమాచారం. గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో, రాయలసీమకు చెందిన బీసీ నేత కృష్ణమూర్తిని గవర్నర్ గా పంపాలని చంద్రబాబు దాదాపు డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. మరి నిర్ణయం ఎలా ఉంటుందో?

# శనిశ్వర విగ్రహంపై రాజకీయం

తిరుపతి, సెప్టెంబర్ 18, తిరుపతిలో అసంపూర్తిగా ఉన్న శనీశ్వర విగ్రహంపై రెండు దశాబ్దాల తర్వాత అకస్మాత్తుగా రాజకీయ దుమారం చెలరేగింది. ఇది విష్ణుమూర్తి విగ్రహమంటూ మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ ధర్మానికి తూట్లు పొడుస్తున్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. నిన్న తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర శిల్పకళాశాల సమీపాన ఉన్న ఓ విగ్రహం పాదపీఠికకు మొక్కి భూమన కళ్లకద్దుకున్నారు. కోనేటిరాయుడా ఏమిటీ నీకీ దుస్థితి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విష్ణుమూర్తి విగ్రహాన్ని పడేసి, అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారని, మద్యం తాగుతున్నారని ఆయన ఆరోపించారు. హిందూ సంఘాలన్నీ ఏకమై ఈ అపచారాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో వైరల్ అయింది. భూమన కరుణాకర్రెడ్డి ఆరోపణలపై టీడీపీ నేతలు వెంటనే స్పందించారు. ఆ విగ్రహం విష్ణుమూర్తిది కాదని, అది అభయ శనేశ్వర విగ్రహమని వారు రుజువు చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆ విగ్రహం అక్కడే ఉందని స్పష్టం చేస్తూ.. రాజకీయ ప్రయోజనాల కోసం భూమన ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే భూమన టార్గెట్ అని కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రెండుసార్లు టీటీడీ చైర్మన్గా పనిచేసిన భూమనకు ఈ విషయం తెలియదా అంటూ వారు ప్రశ్నించారు. ఈ వివాదంపై తిరుమలలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. తప్పుడు ప్రచారాలు చేసేవారిపై క్రిమినల్ కేసులు పెడతామని, జైలుకు పంపిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై టీటీడీ, శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసినా, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ చైర్మన్ తీవ్రంగా హెచ్చరించారు. టీటీడీపై దుష్ప్రచారం చేస్తూ.. హిందువుల మనోభావాలను దేభతెస్తున్నారంటూ టీటీడీ డీఈఈ గోవిందరాజులు భూమన?పై అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అవినాష్ రెడ్డికి ఉచ్చు..

కడప, సెప్టెంబర్ 18,వివేకానంద కేసు కొత్త మలుపు తిరుగుతోందా? ఈ కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వస్తుందా? అవినాష్రెడ్డికి కష్టాలు పొంచి ఉన్నాయా? సుప్రీంకోర్టు తీర్పుతో సునీత మళ్లీ పిటిషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధమైంది. కింది కోర్టు టైమ్ బాండ్ విధించి ఈసారి విచారణకు ఆదేశిస్తుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చినట్టు కనిపిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సునీత రెండు వారాల్లో పూర్తి వివరాలతో సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఆమె పిటిషన్ దాఖలు చేసిన 8 వారాల్లోపు ట్రయల్ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. సునీత ప్రస్తావించబోయే అంశాలు బట్టి మళ్లీ సీబీఐ దర్యాప్తు కొనసాగించాలా? లేదా అనేది ఆధారపడి ఉంటుంది. ఒకవేళ న్యాయస్థానం సీబీఐ విచారణకు ఆదేశిస్తే అవినాష్రెడ్డి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈసారి అరెస్టు నుంచి



ఆయన్ని ఎవరూ కాపాడలేరని అంటున్నారు. సునీత బాధిత కుటుంబం కావడంతో ఆమెకు అనుకూలంగా తీర్పు రావచ్చని సునీత మద్దతుదారుల మాట. వివేకానంద కేసులో మళ్లీ సీబీఐ దర్యాప్తు అవసరమా? లేదా అన్నదానిపై క్లారిటీ ఇచ్చారు. మంగళవారం సుప్రీంకోర్టులో సీబీఐ వివరణ ఇచ్చింది. న్యాయస్థానం ఆదేశిస్తే విచారణ చేసేందుకు తాము సిద్ధమేనని తెలిపింది. సునీత పిటిషన్పై మెరిట్స్ ఆధారంగా విచారించి నిర్ణయాన్ని వెల్లడిస్తామని పేర్కొంది న్యాయస్థానం. ఈ క్రమంలో సునీత తరపు న్యాయవాది సిద్ధార్థలుథ్రా తన వాదనలు వినిపించారు. న్యాయస్థానానికి అందజేశారు. నిందితులకు బెయిల్ రద్దుతోపాటు మళ్లీ దర్యాప్తు కోరుతున్నట్లు అడ్వకేట్ వివరించారు. ఈ క్రమంలో సునీత లాయర్కు న్యాయమూర్తి పలు ప్రశ్నలు సంధించారు. మీ అప్లికేషన్పై నిర్ణయం తీసుకునే వరకు ముందుకు సాగదన్నారు. ట్రయల్ పూర్తి కావడానికి దశాబ్దం పడుతుందని వ్యాఖ్యానించారు. ఈ కేసు విచారణ ఆరునెలల్లో ముగిస్తే తాము ఏదో ఒకటి ఆలోచిస్తామన్నారు. చివరకు ఈ కేసు దర్యాప్తు సాగాలా? వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే అధికారం మళ్లీ సీబీఐ కోర్టుకి అప్పగించింది. పిటిషన్ వేయడానికి రెండువారాలు, దానిపై నిర్ణయం చెప్పడానికి న్యాయస్థానానికి ఎనిమిది వారాలు గడువు ఇచ్చింది సుప్రీంకోర్టు. దీని తర్వాత అవినాష్ రెడ్డితోపాటు పలువురు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై అప్పుడు విచారణ చేస్తామని పేర్కొంది

# అమాత్య కోసం అయ్యన్న చూపులు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18,ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న డిమాండ్ పార్టీ నేతల నుంచి ఎక్కువగా వినిపిస్తుంది. శాసనసభ స్పీకర్ గా ఆయన మంచి పదవిలోనే ఉన్నారు. అయితే స్పీకర్ పదవిలో కంటే అయ్యన్నపాత్రుడు మంత్రిపదవిలో ఉంటేనే పార్టీకి మంచిదన్న అభిప్రాయాలు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా నుంచి టీడీపీ నాయకత్వానికి ఎక్కువగా అందుతున్నాయి. తెలుగుదేశ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినప్పటికీ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అదీ విశాఖ ప్రాంతం కోటా కింద ఖచ్చితంగా అయ్యన్నపాత్రుడికి మంత్రి పదవి దక్కుతుంది. కానీ ఈసారి సీనియర్ నేతలకు అవకాశం దక్కకపోవడంతో అయ్యన్నను అవమానించడం ఇష్టలేని నాయకత్వం శాసనసభ స్పీకర్ గా ఎంపిక చేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పదిహేను నెలలు గడుస్తున్నప్పటికీ మంత్రులు పనితీరు సరిగా లేదని అధినాయకత్వం కూడా భావిస్తుంది. మంత్రి వర్గ సమావేశాల సందర్భంగా ప్రతి సారీ చంద్రబాబు నాయుడు మంత్రులను హెచ్చరిస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆసియాకప్‌లో పాక్ డ్రామా: మ్యాచ్ రిఫరీపై ఆరోపణలు..అసలు నిజం ఇదే..!!



ఆసియా కప్‌లో భాగంగా బుధవారం యూఏఈతో జరగాల్సిన కీలక మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ క్రికెట్ టీమ్ సృష్టించిన డ్రామాకు తెరపడింది. మ్యాచ్ ఆడకుండా వెనక్కి తగ్గుతామని బెదిరించిన పాక్, చివరికి మైదానంలోకి అడుగుపెట్టింది. అయితే, అంతకుముందు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ క్షమాపణలు చెప్పినట్లు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది.దీంతో అసలు ఏం జరిగిందనే దానిపై తెర వెనుక సాగిన చర్చలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.సెప్టెంబర్ 14న భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ సమయంలో కెప్టెన్‌లు సల్మాన్, సూర్యకుమార్ షేక్‌హ్యాండ్ ఇచ్చుకోకపోవడం, టీమ్ షీట్స్ మార్చుకోకపోవడంపై వివాదం మొదలైంది. ఈ ఘటనకు పైక్రాఫ్టే కారణమని, అతడు క్రికెట్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించాడని పీసీబీ ఆరోపించింది. పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ విధుల నుంచి తప్పించాలని కూడా డిమాండ్ చేసింది.అయితే, ఈ ఆరోపణలపై ఐసీసీ (ఎఅఅ) వెంటనే సమీక్ష నిర్వహించింది. తమ దర్యాప్తులో పైక్రాఫ్ట్ ఎలాంటి నిబంధనలనూ ఉల్లంఘించలేదని,మ్యాచ్ నిర్వాహకుడి నుంచి వచ్చిన ఆదేశాలను మాత్రమే ఇరు జట్ల కెప్టెన్‌లకు తెలియజేశాడని ఐసీసీ తేల్చి చెప్పింది. పీసీబీ ఆరోపణలను తోసిపుచ్చుతూ,పైక్రాఫ్ట్‌ను తొలగించే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. అయినప్పటికీ,పీసీబీ తన వైఖరి మార్చుకోలేదు.ఈ వివాదంపై ఆండీ పైక్రాఫ్ట్ సూచనతోనే ఐసీసీ ఒక సమావేశం ఏర్పాటు చేసింది.ఆ సమావేశంలో పైక్రాఫ్ట్ మాట్లాడారు.ఏదైనా అపార్థం జరిగి ఉంటే అందుకు తాను చింతిస్తున్నట్లు వెల్లడించారు.అయితే,తాను కేవలం ఆదేశాలను మాత్రమే పాటించినట్లు పేర్కొన్న ఆండీ..తన బాధ్యతలను అతిక్రమించలేదని స్పష్టం చేశారు.ఈ ప్రకటననే పాక్ క్రికెట్ బోర్డు తమకు క్షమాపణగా చెప్పినట్లు ప్రచారం చేసుకుంది.అంతేకాకుండా, సెప్టెంబర్ 15న జరిగిన మ్యాచ్‌లోనూ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించారంటూ పీసీబీ ఐసీసీకి మరో ఈ-మెయిల్ పంపింది.దీనికి స్పందించిన ఐసీసీ, పాక్ ఆరోపణలకు సరైన ఆధారాలను సమర్పించాల్సిందిగా కోరింది.ఆ వివరాల కోసం ఐసీసీ ఎదురుచూస్తోందని ఒక ఐసీసీ అధికారి వెల్లడించారు. ఈ పరిణామాలన్నీ పాకిస్తాన్ క్రికెట్ జట్టు తీరును మరోసారి బట్టబయలు చేశాయి.

## జపాన్‌లో అడ్డంగా దొరికిన పాకిస్థాన్ 'ఫేక్ ఫుట్‌బాల్ టీమ్'




పాకిస్థాన్ నుంచి జపాన్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన ఓ మానవ అక్రమ రవాణా ముఠా డ్రామా తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ ముఠా తమను తాము ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ ఆటగాళ్లమని చెప్పుకుంటూ అక్రమంగా జపాన్‌లో ప్రవేశించడానికి ప్రయత్నించారు. అయితే జపాన్ అధికారులు వారి మోసాన్ని పసిగట్టి ఆ బృందంలోని మొత్తం 22 మందిని పాకిస్థాన్‌కు తిరిగి పంపించారు. ఈ సంఘటన కలకలం సృష్టించింది.పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఈఎం) నివేదిక ప్రకారం.. ఈ వ్యక్తులందరూ ఫుట్‌బాల్ జెర్సీలు ధరించి ప్రయాణించారు. వారు పాకిస్థాన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్‌కు చెందినవారని చెప్పడానికి ప్రయత్నించారు. అంతే కాకుండా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఫేక్ ఎన్వోసీ పత్రాలు కూడా వారి వద్ద ఉన్నాయని అధికారులు గుర్తించారు. జపాన్ అధికారులు విమానాశ్రయంలో వారిని ప్రశ్నించినప్పుడు వారి ప్రవర్తన అనుమానాస్పదంగా అనిపించింది. ఈ నేపథ్యంలో వారి మోసం బయటపడింది. అయితే ఈ వ్యక్తులు పాకిస్థాన్‌లోని విమానాశ్రయాల నుంచి ఎలాంటి తనిఖీలు లేకుండా అంతర్జాతీయ ప్రయాణానికి ఎలా అనుమతి పొందారనే దానిపై అధికారులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఇది పాకిస్థాన్ విమానాశ్రయాల్లోని భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.సూత్రధారి అరెస్ట్ఈ మోసానికి ప్రధాన సూత్రధారి మలిక్ వకాస్ అని విచారణలో తేలింది. సియాల్‌కోట్‌కు చెందిన మలిక్ వకాస్ 'గోల్డెన్ ఫుట్‌బాల్ ట్రయల్' పేరుతో ఒక ఫేక్ ఫుట్‌బాల్ క్లబ్‌ను స్థాపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారిని జపాన్‌కు పంపించడానికి ఒక్కొక్కరి నుంచి 40 లక్షల నుంచి 45 లక్షల రూపాయల వరకు వసూలు చేసినట్లు పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఈఎం) తెలిపింది. మలిక్ వకాస్‌ను సెప్టెంబర్ 15న అరెస్ట్ చేసి.. అతనిపై పలు కేసులు నమోదు చేశారు.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మలిక్ వికాస్ గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడ్డాడు. జనవరి 2024లో ఇదే తరహాలో నకిలీ పత్రాలు, జపాన్ క్లబ్ 'బోవిస్టా ఎఫ్సీ' నుంచి నకిలీ ఆహ్వాన పత్రాలను ఉపయోగించి 17 మందిని జపాన్ కు పంపినట్లు వెల్లడించారు. అయితే ఆ 17 మందిలో ఎవరూ తిరిగి రాలేదని అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై ఈఎం అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## యూఏఈ కొంపముంచిన ఆఖరి ఓవర్!

ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో యూఏఈ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. అసాధారణ బౌలింగ్‌తో పాకిస్థాన్ బ్యాటర్లను అద్భుతంగా కట్టడి చేశారు. కానీ ఆఖరి ఓవర్‌లో ముహమ్మద్ రోహిద్ ఖాన్ చేసిన తప్పిదం.. ఆ జట్టుకు తీరని నష్టం చేసింది. స్లో ఓవర్ రేట్ కూడా ఆ జట్టు కొంపముంచింది. నిర్ణీత సమయం కంటే ఒక ఓవర్ ఆలస్యమైంది. దాంతో ఆఖరి ఓవర్‌లో సర్కిల్ బయట ఒక ఫీల్డర్ తక్కువగా ఉంచాల్సి వచ్చింది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న షాహిన్ షా అఫ్రిది మరోసారి తన బ్యాట్‌కు పని చెప్పాడు. ఆఖరి ఓవర్‌లో అతను




వరుసగా 6, 6, 4 బాది 18 పరుగులు పిండుకున్నాడు. దాంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులు చేసి గౌరవ ప్రదమైన స్కోర్ అందుకుంది. ఫకార్ జమాన్(36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. షాహిన్ షా అఫ్రిది(14 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29 నాటౌట్) మరోసారి మెరుపులు మెరిపించాడు. యూఏఈ బౌలర్లలో జునైద్ సిద్దిక్(4/14) నాలుగు వికెట్లు తీయగా.. సిమ్రంజిత్ సింగ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. ధ్రువ్ పరషార్ ఒక వికెట్ తీసాడు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్‌కు మరోసారి శుభారంభం దక్కలేదు. పాకిస్థాన్ ఓపెనర్లు సైమ్ అయుబ్(0), ఫర్హాన్(5) తీవ్రంగా నిరాశపర్చారు. కెప్టెన్ సల్మాన్ అఘా(20)తో కలిసి ఫకార్ జమాన్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఈ ఇద్దరూ ఆచితూచి ఆడటంతో పవర్ ప్లేలో పాకిస్థాన్ 2 వికెట్లకు 39 పరుగులు మాత్రమే చేసింది. సల్మాన్ అఘా నిదానంగా ఆడగా.. ఫకార్ జమాన్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఈ జోడీని పరషార్ విడదీసాడు.సల్మాన్ అలీ అఘాను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. 35 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఫకార్ జమాన్ భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన హసన్ నవాజ్(3), కుష్దిల్ షా(4), మహమ్మద్ నవాజ్(4) తీవ్రంగా నిరాశపర్చారు. మహమ్మద్ హరిస్(18) కాసేపు క్రీజులో ఉండగా.. షాహీన్ షా అఫ్రిది భారీ షాట్లతో గౌరవప్రదమైన స్కోర్ అందించాడు.

## కాంస్య పోరుకు అంతిమ్.. ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్



జాగ్రెబ్(క్రొయేషియా) : ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్ల నిరాశజనక ప్రదర్శన కొనసాగుతున్నది. సెమీఫైనల్‌కు చేరి ఆకట్టుకున్న యువ రెజ్లర్ అంతిమ్ పంగల్ ముందంజ వేయలేక పోయింది. బుధవారం జరిగిన మహిళల 53కిలోల సెమీస్ బౌట్‌లో అంతిమ్ 3-5 తేడాతో లుసియా యెపెజ్ గుజ్‌మన్(ఈక్వెడార్) చేతిలో ఓడింది. సెమీస్ వరకు అద్భుత ప్రదర్శన కనబరిచిన అంతిమ్..అదే దూకుడు కనబర్చలేకపోయింది. పారిస్ ఒలింపిక్స్ రజత విజేత అయిన లుసియా తన ఎత్తును అనుకూలంగా మలుచుకుంటూ అంతిమ్‌పై ఆధిపత్యం చెలాయించింది.ఏ దశలోనూ పట్టు వదలని లుసియా తొలి అర్ధభాగంలోనే 4-1 ఆధిక్యం ప్రదర్శించింది. కీలకమైన ద్వితీయార్ధంలోనూ ఈ ఈక్వెడార్ యువ రెజ్లర్ పోరుపై పూర్తి పట్టు సాధించింది. అంతిమ్ ఎన్ని రకాలుగా ప్రయత్నించినా పైచేయి సాధించలేకపోయింది. దీంతో మ్యాచ్ చేజార్చుకున్న అంతిమ్..కాంస్య పతక పోరుకు సిద్ధమైంది. మరోవైపు మనీశా భన్వాల(62కి) రెప్‌చేజ్‌లో బరిలోకి దిగనుండగా, రాధిక(68కి), జ్యోతి బేరివాల్(72కి) ప్రత్యర్థుల చేతిలో ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించారు.

## సాత్విక్ జోడీ జోరు.. పురుషుల సింగిల్స్‌లో ముగిసిన భారత పోరు




షెన్‌జెన్ (చైనా): ఇటీవలే ముగిసిన హాంకాంగ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో రన్నరప్‌తో సత్తాచాటిన భారత పురుషుల డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి చైనా మాస్టర్స్‌లోనూ జోరు కొనసాగిస్తున్నది. బుధవారం ఇక్కడ జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత జోడీ.. 24-22, 21-13తో జునైది అరిఫ్, రాయ్ కింగ్ యాప్ (మలేషియా)ను మట్టికరిపించింది. 42 నిమిషాల్లోనే ముగిసిన పోరులో వరుస గేమ్స్‌ను గెలుచుకున్న భారత ద్వయానికి ప్రత్యర్థి నుంచి తొలి గేమ్‌లో తీవ్ర పోటీ ఎదురైంది. రెండు జంటలు నువ్వానేనా అన్నట్టుగా తలపడ్డాయి.21 నిమిషాల పాటు సాగిన తొలి గేమ్‌ను నెగ్గాక రెండో గేమ్‌లో భారత జోడీ దూకుడు పెంచింది. 11-6తో ఆధిక్యంలో ఉన్న సాత్విక్ జంట.. తర్వాత అలవోకగా మ్యాచ్‌ను ముగించి ప్రిక్వార్టర్స్‌కు చేరింది. కాగా పురుషుల సింగిల్స్‌లో భారత పోరాటం ముగిసింది. హాంకాంగ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన లక్ష్యసేన్.. 11-21, 10-21తో జూనియర్ పోపొవ్ (ఫ్రాన్స్) చేతిలో చిత్తయ్యాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ ధృవ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ.. 19-21, 13-21తో ఫెంగ్ యాన్ ఝె-హువాంగ్ డోంగ్ పింగ్ (చైనా) చేతిలో ఓడింది.

## ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్‌ను ఓడించగలవు: మాజీ క్రికెటర్

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సాధించిన అద్భుతమైన విజయం అనంతరం పాక్ జట్టుపై విమర్శల పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్ జట్టును తీవ్రంగా ఏకిపారేశారు. ఈ వ్యాఖ్యలు తరచూ భారత జట్టుపై విమర్శలు చేసే షాహిద్ అఫ్రిదికి గట్టి సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది.'భారత్‌కు మా క్రికెట్‌ను కూల్చే శక్తి ఉంది': పీసీబీ మాజీ ఛైర్మన్ 'భారత్‌కు మా క్రికెట్‌ను కూల్చే శక్తి ఉంది': పీసీబీ మాజీ ఛైర్మన్ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్ పాకిస్థాన్ జట్టు బలహీనతను ఎత్తి చూపారు. భారతదేశంలో ఉన్న చాలా డొమెస్టిక్ జట్లు.. ఉదాహరణకు ముంబై, పంజాబ్ వంటి జట్లు కూడా పాకిస్థాన్ జట్టును ఓడించగలవని ఆయన అన్నారు. అంతే కాకుండా చాలా ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్ ను ఈజీగా ఓడించగలవని పేర్కొన్నారు. ఈ కామెంట్స్‌తో పాకిస్థాన్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఇర్ఫాన్ పఠాన్ సూచించారు.దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్థాన్ జట్టును కేవలం 127 పరుగులకే కట్టడి చేశారు. పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్‌లో షాహీన్ అఫ్రిది మినహా ఎవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం భారత బ్యాటర్లు లక్ష్యాన్ని కేవలం 15.5 ఓవర్లలోనే ఛేదించి విజయఢంకా మోగించారు. అభిషేక్ శర్మ తొలి రెండు బంతుల్లోనే 10 పరుగులు చేసి మ్యాచ్ పై తమ పట్టును చూపించారు. ఈ గెలుపు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచగా.. పాకిస్థాన్ జట్టు తమ ఆటతీరుపై ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.



# రోజూ ఇదో చెంచా తింటే .. చిరుత పులిలా చెలరేగిపోతారు!




అవిసె గింజలు, చిన్నవిగా కనిపించే ఈ గింజలు, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా గొప్పది. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. అనేక రోగాలను తగ్గించే గుణాలు ఈ గింజల్లో ఉన్నాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వలన మన శరీరానికి ఎన్నో విధాలుగా మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.! జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సులభతరం చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన అతిగా తినడం తగ్గుతుంది, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఈ గింజలలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారం నుండి చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అవిసె గింజలలో ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన తక్కువ ఆహారం తీసుకుంటాము. ఆరోగ్యకరమైన కొవ్వులు జీవక్రియను పెంచుతాయి . కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి, పొడిబారకుండా చేస్తాయి . చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి . చర్మ వ్యాధులను నివారిస్తాయి. అలాగే, అవిసె గింజలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలను తగ్గిస్తుంది. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు , లిగ్నాన్స్ ఉంటాయి. ఈ రెండింటికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది, అవిసె గింజలు దీన్ని నివారించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి అవిసె గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అవిసె గింజలలో యాంటీఆక్సిడెంట్లు , పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ ఉంటాయి. ఇవి ఫైటోఈస్ట్రోజెన్‌లు, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేస్తాయి. లిగ్నాన్స్ మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన తర్వాత వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ , యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ రెండింటికి క్యాన్సర్ నివారణ లక్షణాలు ఉన్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజలు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. ఎలా తీసుకోవాలి: అవిసె గింజల పొడిని రోజుకు ఒక చెంచా తీసుకోవడం చాలా సులభం. మీరు దీన్ని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. దీనిని స్మూతీలలో కలుపుకోవచ్చు. పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలిపి తీసుకోవచ్చు. సలాడ్‌లు లేదా కూరగాయలపై చల్లుకోవచ్చు. బేకింగ్ వంటకాల్లో ఉపయోగించవచ్చు. నేరుగా నీటితో కలిపి తీసుకోవచ్చు. అయితే అవిసె గింజలను ఎప్పుడూ వేయించకుండా లేదా వేడి చేయకుండా తీసుకోవాలి. వేడి చేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయి. ఈ పొడిని నిల్వ చేయడానికి గాలి చొరబడని కంటైనర్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అవిసె గింజల పొడిని తీసుకునేటప్పుడు తగినంత నీరు త్రాగాలి, ఎందుకంటే అవి ఫైబర్ అధికంగా కలిగి ఉంటాయి. మీరు ఏదైనా వైద్యపరమైన సమస్యలతో బాధపడుతుంటే లేదా మందులు వాడుతుంటే, అవిసె గింజల పొడిని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.








# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!




మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసులు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. లవంగాలు లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పనిచేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి. యాలుకలు వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్ ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి. ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్కలో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకు బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీ ఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.

# డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?

పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం. పుచ్చకాయలో పోషక విలువలు: పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది.



కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చూస్తేనే వాంతులు ఖాయం పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు: మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. । గ్లైసెమిక్ సూచిక: గ్లైసెమిక్ సూచిక (ఉఎ) అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. గ్లైసెమిక్ లోడ్ అనేది ఆహారంలోని పరిమాణం మరియు ఉఎ రెండింటినీ పరిగణలోకి తీసుకునే సంఖ్య. ఉఒ అనేది రక్తంలో చక్కెర స్థాయిలపై ఒక ఆహారం యొక్క మొత్తం ప్రభావాన్ని మరింత ఖచ్చితంగా అంచనా వేస్తుంది. డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే: డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది వారి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి , రక్తంలో చక్కెర స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ , నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇతర ఆహారాలతో కలిపితింటే?: అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పుచ్చకాయను చిన్న భాగాలలో తినడం ముఖ్యం. ఒక కప్పు పుచ్చకాయలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పుచ్చకాయను ప్రోటీన్ , ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఇతర ఆహారాలతో కలిపి తినడం రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మీరు పుచ్చకాయను గింజలు, విత్తనాలు లేదా పెరుగుతో తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం: పుచ్చకాయ తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం, అది మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి సందేహాలు ఉంటే, వైద్యుడు లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సరైన సలహా ఇవ్వగలరు. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ మరియు నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు భాగం నియంత్రణను పాటించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.




# మిరాయ్ బాక్సాఫీస్ హవా..

## మరోసారి 100 కోట్ల క్లబ్‌లో తేజ సజ్జా



: తెలుగు సినిమాల్లో బాక్సాఫీస్ హంగామా మళ్లీ మిరాయ్ రూపంలో కనిపిస్తోంది. యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రతి రోజు కొత్త రికార్డులు సృష్టిస్తూ దూసుకుపోతోంది. విడుదలైనప్పటి నుంచి హౌస్‌ఫుల్ షోలు కొనసాగుతున్న ఈ సినిమాకి అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే హనుమాన్ తో రికార్డ్ స్థాయిలో రెస్పాన్స్ అందుకున్న తేజ ఇప్పుడు మిరాయ్ తో మరో మైల్ స్టోన్ ను సొంతం చేసుకున్నాడు. ప్రత్యేకంగా 5 రోజులు పూర్తికావడానికి ముందే మిరాయ్ 100 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి అడుగుపెట్టడం ఇండస్ట్రీని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా ఇంత భారీ వసూళ్లు సాధించడం స్టార్ హీరోలకే సాధ్యమవుతుందని భావిస్తారు. కానీ తేజ సజ్జా మాత్రం తన కష్టానికి, తన ఎంపిక చేసిన కంటెంట్‌కి తగిన ప్రతిఫలాన్ని అందుకుంటూ కొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నారు. యాక్షన్, ఫాంటసీ, సూపర్ హీరో జానర్ కావడంతో మిరాయ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అమెరికా బాక్సాఫీస్ వద్ద కూడా ఈ సినిమా ఊహించని రీతిలో దూసుకుపోతోంది. కేవలం 5 రోజుల్లోనే మిరాయ్ 2 మిలియన్ డాలర్ల మార్క్ దాటేయడం అరుదైన ఘనత. హనుమాన్ తర్వాత వరుసగా మరోసారి తేజ సజ్జా ఈ రికార్డును నమోదు చేయడం ఆయన పెరుగుతున్న మార్కెట్‌కి నిదర్శనం. ఇక ఇండియాలో అయితే మంగళవారం ఒక్క రోజే ఒక లక్షకు పైగా టిక్కెట్లు బుక్ కావడం సినిమాపై ఉన్న డిమాండ్‌ని స్పష్టంగా చూపిస్తోంది. ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నట్లు, మిరాయ్ విజయానికి ప్రధాన కారణం తేజ సజ్జా డెడికేషన్, డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విజువల్ ట్రీట్, నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ పెట్టిన భారీ కృషి అని అంటున్నారు. ఈ ముగ్గురి విజన్ వల్లే ఈ సినిమా సాధారణ కమర్షియల్ సినిమాలకన్నా విభిన్నంగా నిలిచి, ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది అని పేర్కొంటున్నారు. అలాగే మనోజ్ మంచు విలన్ పాత్రలో చేసిన పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ కూడా సినిమా బలంగా నిలిచేలా చేసింది. ఆయన ఎనర్జీ తేజ సజ్జా పాత్రకి సరైన బ్యాలెన్స్ ఇచ్చింది. ఈ ఇద్దరి మధ్య స్క్రీన్‌పై కనిపించిన కాంపిటీషన్ ప్రేక్షకులను బాగా ఎంటర్టైన్ చేస్తోంది. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఫాంటసీ ఎలిమెంట్స్ మిరాయ్‌ని పాన్ ఇండియా స్థాయిలో సూపర్ హిట్‌గా మార్చాయి. మొత్తం మీద, మిరాయ్ విజయంతో తేజ సజ్జా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. వరుసగా రెండు పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఒక కొత్త తరహా సూపర్ హీరోని పరిచయం చేశాడు. ఇప్పుడు 100 కోట్ల క్లబ్‌లోకి చేరిన మిరాయ్, రాబోయే రోజుల్లో మరెన్ని రికార్డులను బద్దలుకొడుతుందో చూడాలి.




# ఆర్యన్ ఖాన్ కెమెరా ముందు అందుకే నవ్వడా?




బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ గురించి అందరికీ తెలిసిందే. హీరోగా ఎంట్రీ ఇస్తాడని అంతా అనుకుంటే.. అందరినీ ఆశ్చర్యపరిచేలా డైరెక్టర్ గా కెరీర్ ను స్టార్ట్ చేశారు. ఇప్పుడు డెబ్యూ మూవీ ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. మరికొద్ది రోజుల్లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఆర్యన్ ను చూస్తే.. చిన్న షారుక్ లా కనిపిస్తాడు. కానీ ఓ విషయంలో మాత్రం కాదు. సాధారణంగా షారుక్.. ఫోటోలకు పోజులిచ్చినప్పుడు కచ్చితంగా నవ్వుతారు. ఆర్యన్ మాత్రం నవ్వడు. సీరియస్ లుక్ లో కనిపిస్తుంటాడు. ఎందుకు ఆర్యన్ సీరియస్ గా ఉంటాడని కొందరు నెటిజన్లు డిస్కస్ చేసుకోగా.. ఇప్పుడు ఓ క్లారిటీ వచ్చింది!ఆర్యన్ ఖాన్ డెబ్యూ మూవీలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయాల్ ఆ విషయంపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అతడికి కెమెరా ముందు నవ్వడమంటే భయమని, అందుకే నవ్వరని చెప్పారు. అదే వైఖరిని కొనసాగించడానికి ఇష్టపడతాడని, కానీ మా విషయంలో మాత్రం నవ్విస్తుంటారని రాఘవ్ చెప్పుకొచ్చారు. ఆర్యన్ లో చిన్న పిల్లల శక్తి ఉ ందని, కానీ కెమెరా ముందు అతనికి నవ్వడం అలవాటు లేదని తెలిపారు. అయితే అది నాకు, గర్ల్ ఫ్యాన్స్ కు బాగా ఇష్టమని చెబుతూ నవ్వేశారు. ఒక రోజు తాను ఖచ్చితంగా కెమెరా ముందు నవ్విస్తానని చెప్పగా, అప్పుడు అతను వద్దు బ్రో.. అలా చేయవద్దు బ్రో అంటూ రిక్వెస్ట్ చేశాడని గుర్తు చేసుకున్నారు.తాను నవిస్తానని చెబుతానని తెలిపారు. అదే సమయంలో ఆర్యన్ మూవీలో నటిస్తున్న లక్ష్య కూడా మాట్లాడారు. ఒకవేళ ఆర్యన్ నవ్వినా.. ఆ ఫోటోలు అస్సలు బయటికి రావని చెప్పారు. దీంతో ఇప్పుడు రాఘవ్ జుయాల్, లక్ష్య చేసిన కామెంట్స్.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. అందుకే ఆర్యన్ నవ్వడా అంటూ మాట్లాడుకుంటున్నారు. అయితే ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ మూవీ, థియేటర్ లో కాకుండా సెప్టెంబర్ 18 నుంచి నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కు రానుంది. ప్రమోషనల్ కంటెంట్ మంచి హైప్ ను క్రియేట్ చేసింది. సినిమా కంటెంట్ అదే స్థాయిలో ఉంటే ఆర్యన్ కు డెబ్యూతో హిట్ పడడం ఖాయం. మరేం జరుగుతుందో వేచి చూడాలి.


# కాంచనకి శ్రీవల్లి తోడైతే.. పాన్ ఇండియా రచ్చ ఖాయం!

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప ఫ్రాంచైజీ మూవీలో శ్రీవల్లి పాత్రను పోషించడం ద్వారా రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. పుష్ప తర్వాత హిందీలో వరుస పెట్టి సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు అక్కడ చేయడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బాలీవుడ్ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు వస్తున్నప్పటికీ రష్మిక మందన్న సౌత్ సినిమాలను కొనసాగిస్తూనే ఉంది. అంతే కాకుండా కొన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేస్తూ బిజీగా ఉంది. ఈ సమయంలో ఈమెను ప్రముఖ కొరియోగ్రాఫర్ కమ్ డైరెక్టర్ రాఘవ లారెన్స్ సంప్రదించాడు అనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కోలీవుడ్‌లో ప్రస్తుతం ఈ వార్త ప్రముఖంగా వినిపిస్తోంది. తమిళ సినిమా ఇండస్ట్రీ వర్గాల వారు వీరిద్దరి కాంబోలో మూవీ ఉంటుందని బలంగా చెబుతున్నారు. కాంచన 4 సినిమా కోసం రష్మిక మందన్న.. ప్రస్తుతం రాఘవ లారెన్స్ కాంచన 4 సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటి వరకు వచ్చిన కాంచన ఫ్రాంచైజీ సినిమాలకు పాన్ ఇండియా రేంజ్‌లో మంచి హిట్ టాక్ వచ్చింది. అందుకే ఈ సినిమాపై అన్ని భాషల ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉంటాయి. ఇది తమిళ సినిమా అయినప్పటికీ తెలుగులో డైరెక్ట్ తెలుగు సినిమా స్థాయిలో విడుదల కావడం మనం చూడబోతున్నాం. అంతే కాకుండా ఇతర భాషల్లోనూ కాంచన 4 సినిమా భారీ రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా పూజా హెగ్డే నటిస్తూ ఉండగా, కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్ నోరా ఫతేహీ నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇదే సమయంలో కీలకమైన దెయ్యం పాత్రను రష్మిక మందన్నతో చేయిస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేశారట. అందుకే లారెన్స్ చిన్న చిన్న మార్పులు చేసి రష్మిక వద్దకు వెళ్లాడని వార్తలు వస్తున్నాయి. పూజా హెగ్డే, నోరా ఫతేహీ హీరోయిన్స్‌గా.. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను చేసేందుకు రష్మిక ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అందుకే కాంచన 4 సినిమాలో ఈ శ్రీవల్లి ఉంటుంది అనే విశ్వాసం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు లారెన్స్ ఆమెను సంప్రదించాడా లేదా అనేది మాత్రం ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. సోషల్ మీడియాలో ఎవరికి తోచిన విధంగా వారు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. కాంచన 4 లో దెయ్యంగా రష్మిక నటిస్తే ఖచ్చితంగా పాన్ ఇండియా రేంజ్‌లో రచ్చ రచ్చ అన్నట్లుగా కలెక్షన్స్ నమోదు కావడం ఖాయం. బాక్సాఫీస్ షేక్ కావాలంటే రష్మిక వంటి స్టార్ కాస్ట్ కాంచన 4 లో అవసరం అని లారెన్స్ కూడా భావిస్తున్నాడని, అందుకే ఆమెకు అత్యధిక పారితోషికం ఇచ్చి మరీ నటింపజేసే ప్రయత్నాలు చేస్తున్నారు అంటూ వార్తలు వస్తున్నాయి. అసలు విషయం ఏంటి అనేది ముందు ముందు తెలిసే అవకాశాలు ఉన్నాయి. కాంచన 4 పై రాఘవ లారెన్స్ కాన్ఫిడెన్స్.. సూపర్ హిట్ ఫ్రాంచైజీ మూవీ అయిన కాంచన 4 లో ఈమె ఉంటే ఖచ్చితంగా మంచి బిజినెస్ క్రియేట్ కావడంతో పాటు, మంచి బజ్ క్రియేట్ అవుతుంది అనేది ఇండస్ట్రీ వర్గాల అభిప్రాయం. ప్రస్తుతం రష్మిక మందన్నకు ఉన్న మార్కెట్ నేపథ్యంలో కాంచన 4 లో ఆమె నటిస్తే ఖచ్చితంగా అత్యధిక పారితోషికం ఇవ్వాల్సి ఉంటుంది.



# రాజా సాబ్ ఫ్యాన్ ఫీస్ట్.. ప్లానింగ్ పీక్స్ అంతే..!

: రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమా 2026 జనవరి 9న రిలీజ్ ఫిక్స్ చేశారు. సంక్రాంతి బరిలో ప్రభాస్ తన స్టామినా చూపించాలని దిగుతున్నాడు. ఆల్రెడీ సంక్రాంతికి ఇప్పటికే కొన్ని సినిమాలు రిలీజ్ షెడ్యూల్ చేశాయి. ఐతే రాజా సాబ్ తో ఆ సినిమాలు పోటీ పడక తప్పదు. మారుతి డైరెక్షన్ లో హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో వస్తుంది రాజా సాబ్. టీజర్ తోనే సినిమా సంథింగ్ స్పెషల్ అనిపించేశాడు మారుతి. రాజా సాబ్ కి థమన్ మ్యూజిక్ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లేలా ఉంటుందనిపిస్తుంది.ప్రభాస్ ఎలివేషన్స్ పీక్స్.. రాజా సాబ్ సినిమా ఫ్యాన్ ఫీస్ట్ పక్కా అనేస్తున్నారు మేకర్స్. సినిమాలో ప్రభాస్ క్యారెక్టరైజేషన్ తో పాటు ఆయనకు ఇచ్చే ఎలివేషన్స్ ఇంకా స్క్రీన్ ప్లే అన్నీ కూడా రెబల్ ఫ్యాన్స్ కి మాత్రమే కాదు ఆడియన్స్ కి ఫుల్ ట్రీట్ ఇస్తాయట. ఈ సినిమాలో ప్రభాస్ ఎంట్రీ సాంగ్ ని కూడా ఒక ర్యాప్ సాంగ్ గా ప్లాన్ చేస్తున్నారట. థమన్ ఈ సాంగ్ ని డిఫరెంట్ గా డిజైన్ చేశాడని టాక్. రాజా సాబ్ సినిమాలో థమన్ బాలీవుడ్ ఓల్డ్ క్లాసిక్ సాంగ్ ఒకటి రీమిక్స్ చేస్తాడన్న టాక్ వచ్చింది. అది ఉందో లేదో తెలియదు కానీ ప్రభాస్ ఎంట్రీ సాంగ్ మాత్రం ర్యాపర్ సూరజ్ చెరుకత్ తో పాడిస్తున్నాడట. ఆల్రెడీ సాంగ్ కంపోజింగ్ పూర్తవగా త్వరలో షూట్ చేస్తారట. ఈ మూవీలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ ఫిమేల్ లీడ్ గా చేస్తున్నారు. హర్రర్ జోనర్ లోనే కొత్త అటెంప్ట్.. రాజా సాబ్ సినిమా హర్రర్ జోనర్ లోనే కొత్త అటెంప్ట్ అని అంటున్నారు. మారుతి మార్క్ కామెడీ మిస్ అవ్వదని టీజర్ తోనే చూపించారు. ఇక రెబల్ ఫ్యాన్స్ కోరుకునే మాస్ అంశాలైతే కొదవ ఉండదని టాక్. ఏది ఏమైనా మారుతి రాజా గారి ఇమేజ్ కి తగ్గట్టుగానే రాజా సాబ్ ని చేస్తున్నాడని అనిపిస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సంక్రాంతికి వస్తుంటే హనుతో చేస్తున్న సినిమా సమ్మర్ లేదా సెకండ్ హాఫ్ లో రిలీజ్ ఉంటుందట. ఇక సందీప్ వంగతో చేసే స్పిరిట్ సినిమా సెట్స్ మీదకు వెళ్లేందుకు రెడీగా ఉంది. ప్రభాస్ డేట్స్ కోసమే సందీప్ వెయిటింగ్ అని టాక్. ఇదే కాకుండా మరో 3 సినిమాలు ప్రభాస్ లైన్ లో ఉన్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రీసెంట్ గా మిరాయ్ తో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత రాజా సాబ్ ఆ హిట్ జోష్ ని కొనసాగించేలా ఉంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**